# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం, 14.08.2025

03


## ముదిరాజ్ సేవా సంఘం కార్యదర్శిగా వీరమల్ల ఇందిరా ముదిరాజ్

**హైదరాబాద్ నీలగిరి వార్త (ఆగస్టు 13):**

ముదిరాజ్ సేవా సంఘం కార్యదర్శిగా వీరమల్ల ఇందిరా ముదిరాజులను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పడిగే యాదగిరి మంగళవారం ఎల్బీనగర్ లో నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఇందిరా ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులు రాజకీయ సామాజిక రంగాలలో రాణించేందుకు కృషి చేస్తానని అన్నారు. జనాభాలో సగభాగం ఉన్న వెనుకబడిన వర్గాలను అన్ని రంగాలలో ముందంజలో ఉంచుతానన్నారు. ఈ కార్యక్రమంలో సంగం వ్యవస్థాపక అధ్యక్షులు నారాయణ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి గంగాదేవి సత్య ముదిరాజ్ గౌరవ సలహాదారు జోగయ్య జోగయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు



## నీలగిరి వార్త రిపోర్టర్ మహేందర్ కు 10,000 ఆర్థిక సహాయం అందించిన

### నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పెట్ మండలం**

గత ఎనిమిది నెలలుగా ఆరోగ్యం పరిస్థితి సరిగ్గా లేక సర్జరీ అయ్యి రెస్ట్ తీసుకుంటున్న నీలగిరి వార్త జిల్లా రిపోర్టర్ మహేందర్ ను కలిసి తన బాగోగులు తెలుసుకొని తన వంతు సహాయంగా చేసి ధైర్యం చెప్పి రావడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ తో పాటు ఏక్మామిడి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరమేష్ మాట్లాడుతూ. రిపోర్టర్ మహేందర్ పరిస్థితి అర్థం చేసుకొని పెద్ద మనసుతో తనకు తోచిన సహాయంతో పెద్ద మనసు చాటుకున్న కొండలు యాదవ్ అన్నకు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. అదేవిధంగా మహేందర్ కు ఎప్పుడైనా ఎలాంటి ఇబ్బంది ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉండి పరిస్థితిని అర్థం చేసుకొని సహాయం చేయడానికి నవాబుపేట మండల నాయకులు ఎల్లప్పుడు కృషి చేస్తారని. వారు పేర్కొన్నారు కొండల్ యాదవ్ మాట్లాడుతూ. భయపడకుండా ధైర్యంగా ఉండాలని త్వరలో కోలుకొని మళ్ళీ రిపోర్టర్గా వార్తలు రాసి మంచి పేరు తెచ్చుకోవాలని నీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అన్నగా నేను కాంగ్రెస్ నాయకులు మాతోపాటు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్చార్జ్ భీమ్ భరత్ అన్న సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. భీమ్ భరత్ అన్న తో మాట్లాడి త్వరలో అన్ని విధాలుగా నీకు అండగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ పేర్కొన్నారు. ఎప్పుడు ఎలాంటి సమస్య అయినా నాకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.



## ప్రముఖ వ్యాపారవేత్త గుప్తా రియాల్టీ వీర బొమ్మ శ్రీనివాస్ గుప్త కుమార్తె వివాహానికి హాజరైన వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్త

**హైదరాబాద్ నీలగిరి వార్త:**

హైదరాబాద్ లోనీ అనన్య కన్వెన్షన్ సెంటర్లో ప్రముఖ వ్యాపారవేత్త వీర బొమ్మ శ్రీనివాస్ గుప్తా కుమార్తె సాహితి వివాహానికి హాజరైన తెలంగాణ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త ,వారితో పాటు పలువురు నాయకులు హాజరై వదువరులను ఆశీర్వదించారు.



## సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు

### - వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం మరియు అలీఖాన్ ల నియామకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాను.తమ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ వ్యతిరేకించడం మరియు ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్ లను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఉద్యకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ పిటిషన్ దాఖలు చేయడంతో... గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్ల నియామకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. గతంలో కూడా దాసోజు శ్రవణ్ .. ఒక ఉద్యమ నేతగా సహచర ఉద్యమకారుడికి అన్యాయం చేయొద్దంటూ కోదండరామ్ కు సైతం లేఖ రాశారు. న్యాయం కోసం గవర్నర్ నిర్ణయంపై కోర్టుకు వెళ్లిన ఆయనకు అనుకూలంగా తీర్పు రావడం సంతోషాన్నిచ్చింది. చివరకు న్యాయమే గెలిచింది. సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిది, సుప్రీం తీర్పుతోనైనా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి జ్ఞానోదయం జరగాలని ఆశిస్తున్నాను.

## ప్రజల అభీష్టం మేరకు బీసీ బిల్లుకు మోడీ ప్రభుత్వం ఆమోదం తెలపాల్సిందే

### - తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బిల్లు ఆమోదానికి బిజెపి నాయకులను నిలదీయండి

### - విలేకరుల సమావేశంలో మధుయాష్కీ గౌడ్

**హైదరాబాద్ నీలగిరి వార్త ఆగస్టు 13:**

ప్రజల అభీష్టం మేరకు కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాల్సిందేనని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తో కలిసి మధుయాష్కి గౌడ్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఏ విధంగా అయితే జరిగిందో.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కూడా అలానే సాధిస్తామని మధుయాష్కి పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజల డిమాండ్కు తలొగ్గి బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు చేయాల్సిందేనని పేర్కొన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లుపై బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపినప్పటికీ.. ఢిల్లీలో మాత్రం అడ్డుకోవడం విడ్డూరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగానైతే పార్టీలపై, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి చేసి నిలదీశారో.. అదేవిధంగా బీసీ బిల్లును అడ్డుకుంటున్న రాష్ట్రంలోని బిజెపి ఎంపీలను ఎక్కడికక్కడ నిలదీసి వారిపై ప్రజలు ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. తమిళనాడులో 68 శాతం రిజర్వేషన్స్ సాధ్యమైనప్పుడు.. తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదని .. ప్రజలు భాగస్వామ్యమై ఉద్యమించాలని పేర్కొన్నారు.

దేశంలో మోడీ ప్రభుత్వం.. ఎన్నికల కమిషన్ కలిసిపోయాయని.. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో, ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో ఓటు చోరీకి పాల్పడ్డారని, ఆయా నియోజకవర్గలలో లక్షల సంఖ్యలో బోగస్ ఓట్లను చేర్చాలని విమర్శించారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత అనూహ్యంగా ఓటు పర్సంటేజ్ ని పెంచడం బిజెపి - ఎన్నికల కమిషన్ అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు.



ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఓట్ చోరీ పై రాహుల్ గాంధీ గారు చేపడుతున్న ప్రజా ఉద్యమానికి మద్దతు తెలపాలని, ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు ఇందులో భాగస్వామమై పోరాడాలని పేర్కొన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం దోపిడీయే లక్ష్యంగా పాలన సాగిందన్నారు. 2014 ముందు తర్వాత వాళ్ళ ఆస్తులు ఎంతో తేల్చితే వాళ్ళ దోపిడీ ఎంత స్థాయిలో ఉందో బయటపడుతుందన్నారు. సారా అజెండాగా బీఆర్ఎస్ పాలన సాగితే.. సామాజిక న్యాయం ఎజెండాగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ.. ప్రజల మన్ననలను పొందు తుందని పేర్కొన్నారు. రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువాడి కృష్ణారావు, కిసాన్ సెల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జలపతి రెడ్డి, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మెట్ పల్లి టౌన్ అధ్యక్షులు జెట్టి లింగం తదితర నాయకులు ఉన్నారు.

## మహాలక్ష్మి పథకం ఆర్టీసీ ఆర్థికంగా బలోపేతం అవుతుంది

### బస్సు సర్వీస్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**నీలగిరి వార్త ఆగస్టు 13 హైదరాబాద్**

బుధవారం సంగెం మండలంలోని షాపూర్,లోహిత,రామచంద్రపురం గ్రామాల మీదుగా పునరుద్ధరించబడిన కొత్త ఆర్టీసీ బస్సు సర్వీస్ లను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.అంతకముందు రిబ్బన్ కట్ చేసి,బస్సును స్వయంగా నడుపుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్నదని అన్నారు.2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి రాగా.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని,త్వరలో ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయబోతున్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాల ద్వారా ఆర్టీసీ కి 6వేల కోట్లు లాభం వచ్చిందని తెలిపారు.గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.కొత్త బస్సుల ప్రవేశం ద్వారా ప్రజలకు సమయానికి, సౌకర్యవంతంగా ప్రయాణం చేసే అవకాశం లభిస్తుందని తెలిపారు.భవిష్యత్తులో నియోజకవర్గంలోని మరిన్ని గ్రామాలకు రవాణా సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.నియోజకవర్గంలోని ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్త ఆర్టీసీ బస్సులు ప్రారంభిస్తున్నామని అన్నారు.



## ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.పోతురాజు

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

ఆటో డ్రైవర్లను కూటమి ప్రభుత్వ0 ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆటో డ్రైవర్లకు జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందనీ ఆయన చెప్పారు. ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్న డ్రైవర్లకు మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల ఇటు కుటుంబ పోషణ, అటు ఆటో ఫైనాన్స్ కట్టుకోలేని పరిస్థితి నెలకొంటుందని ఆయన చెప్పారు. దీని కారణంగా ఆటో డ్రైవర్ల కుటుంబాలు వీధిన పడాల్సిన దుస్థితి నెలకొంటాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తక్షణమే పునరాలోచించి ఆటో డ్రైవర్ల కుటుంబాలను సంవత్సరానికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని ఆటో కొనుగోలుకు సబ్సిడీ రుణం ఇవ్వాలి ఆటో కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలి డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలి. పైన్లు తగ్గించాలి ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆటో కార్మికుల కుటుంబాలను న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## వరద బాధితులకు అండగా బి వి జి ఫౌండేషన్

**తాండూరు, ఆగస్టు 13 :**

వరద బాధితులకు బి వి జి ఫౌండేషన్ స్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ నిలిచారు. బుధవారం బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో వర్షం కారణంగా ఇళ్లలోకి నీరు చేరి అతలాకుతలం చేసిన సందర్భంగా వారికి చేయూతనందించాలనే సదుద్దేశంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సునీల్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## త్రాగునీటి కోసం కాలి బిందెలతో ఆందోళన

### వీధి లైట్లు సీసీ రోడ్లు,డ్రైనేజ్ లు నిర్మించాలి

### మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ హైమావతి

**హుకుంపేట నిలగిరి వార్త ప్రతినిధి**

మండల కేంద్రం హుకుంపేట గ్రామానికి త్రాగునీరు సదుపాయం కల్పించాలని,ఆదివాసి గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో కాళీ బిందెలతో గిరిజన సంఘం కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. జిల్లా పంచాయితీ అధికారి,మండల స్పెషల్ ఆఫీసర్ కె పి చంద్రశేఖర్ నీ అడ్డుకొని పెద్దపెట్టున నినాదాలు చేశారు, సమస్యలతో కూడిన వినతిపత్రం అందించినట్టు సంఘ జిల్లా కార్యదర్శి ఎస్ హైమావతి,మండల కార్యదర్శి కె అరుణ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలకేంద్రం హుకుంపేట మేజర్ పంచాయతీలో గత ఐదు సంవత్సరాల నుండి సురక్షితమైన త్రాగునీరు అందించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేసారన్నారూ. వీధి వీధకి పైపులు,టేపులు బిగించిన గుత్తేదారులకు బిల్లులు చెల్లించి నీళ్ళు సరఫరా చేయడం మరిచారన్నారు. సిపిఎం కాలనీ,మొదమాంబ కలని,నిలాగడ్డ విధులకు ఇప్పటికీ సుక్క నీరు అందించలేదు అన్నారు.విధి లైట్లు, ఏర్పాటు చేయడం,సీసీ రోడ్లు,డ్రైనేజ్ లు నిర్మించడంలో ప్రజాల అవసరాలను పక్కన పెట్టి పంచాయితీ అధికారులు ఇష్ట రీతిన నిర్మాణాలు చేపడుతున్నారు. అని తెలిపారు.ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు,నీలమ్మ, మణి,పంతులమ్మ, గౌరీ, కీర్తన మంజుల, శైలజ సుజాత పాల్గొన్నారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# పార్లమెంట్ సమావేశాలు ఎందుకు?

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృథా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్‌ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్న ప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్‌ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్‌ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జిఎస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్దతి మారాలి.

## పి ఏ సి ఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**మంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ముంచంగిపుట్టు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రిసభ్య కమిటీలో చైర్మన్ గా నియమితులైన సామల బాబూజీ, వైస్ చైర్మన్ గా రోబ్బ గణపతి లను రాష్ట్ర జీసీసీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఘనంగా పూలాబొకే ఇచ్చి దుస్సలువతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మీపై నమ్మకంతో ఇచ్చిన పదవిని వమ్ము చేయకుండా ప్రజా సేవ చేయడానికి ప్రయత్నం చేయాలని ఇలాంటి పదవులు ఇంకా ఎన్నో ఎన్నెన్నో అధిరోహించాలని ప్రజా పక్షాన ఉంటూ ప్రజలకు సేవ చేయాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ముంచంగిపుట్టు మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్,మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం,టీడీపీ సీనియర్ నాయకుడు రామమూర్తి వనభాసింగి సర్పంచ్ వనుము లక్ష్మణ్,లక్ష్మీపేట సర్పంచ్ లకే అశోక్ కుమార్,అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు,క్లస్టర్ ఇంచార్జి మజ్జి చిన్ని,యూనిట్ ఇంచార్జి కామేష్ బూత్ ఇంచార్జి రామారావు మాజీ కో ఆపరేటివ్ డైరెక్టర్ టమికె నూకరాజు క్లస్టర్ ఇంచార్జి మురళి టీడీపీ యువ నాయకులు రవి పాల్గొన్నారు



## జనసేన పార్టీ ఇంచార్జ్ బి. లక్ష్మన్నను కలిసిన పెద్ద కడబూరు మండల జనసేన పార్టీ నాయకులు

**మంత్రాలయం.. నిలగిరి వార్త( 13 బుధవారం)**

మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి బి. లక్ష్మన్న ను కలిసిన జనసేన పార్టీ పెద్దకడూబురు మండల నాయకులు పెద్దకడబూరు మండలం కేంద్రంలో ఉన్న వ్యవసాయ సహకార సహాయక సంఘం( సొసైటీ) లో నూతన త్రిసభ్య కమిటీలో డైరెక్టర్ గా ఎన్నికైన సాలె అనిమేషను జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జ్ అభినందనలు తెలిపారు. అనంతరం సొసైటీ నూతన డైరెక్టర్ సాలే అనిమేష్, పెద్దకడూరు మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు జిలకర గణేష్, చిన్నకడబూరు మహాదేవ,గోపాల్, రాజు, సుభాన్ అందరూ కలిసి మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్నను పూలమాలతో సత్కరించి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో కృషిచేసి మంత్రాలయం నియోజకవర్గం లో జనసేన పార్టీని తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు కృషి చేయాలని లక్ష్మన్న పిలుపునిచ్చారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీకి రావలసిన కోట ను ఐకమత్యంతో అందరూ కలిసి కృషిచేసి సాధించుకోవాలని లక్ష్మన్న పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాబోవు కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేస్తామని వాల్మీకి బి లక్ష్మన్న ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు జనసేన పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

### మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం

### మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు

**ఇస్లామాబాద్,ఆగస్ట్13నీలగిరి వార్త ప్రతినిధి**

సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు–బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు– మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు– సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

## ఏనుగురాయి పంచాయతీలో మరియు పొలం పిలుస్తోంది

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని ఏనుగురాయి., కొండపడ.,గ్రామాల్లో రైతులు వ్యవసాయ అనుబంధ శాఖ అధికారుల సమక్షం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.రైతుల రాగులు పంట విత్తిన తరువాత చెయ్యవలసిన. యాజ్య మన్య పద్ధతులు ప్రకృతి వ్యవసాయం ఘన జీవామృతం ద్రవ జీవామృతం.వేప కషాయం తయారీ విధానం రైతులు వరి.కి రాగి పంటలలో ఏ విధంగా ఉపయోగించాలి అనేది వివరించటం జరిగింది. పి ఎం ఎఫ్ బి వై బీమా వరి పంట కి ఎంత కట్టాలి.,ఏ విధంగా ఉపయోగ పడుతుంది.,అలాగే రైతులు దగ్గర వాళ్ళు వాడుతున్న పని ముట్లు.ఇవి కాకుండా రైతులకి కావలసిన పవర్ టిల్లర్లు.,తార్పలీన్లు ఎంత మంది రైతులకి కావాలి అనేది రైతులు వారిగా తీసుకోవటం జరిగింది.అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఇప్పటికీ బ్యాంకుల్లో రైతులకి డబ్బులు పడక పోయినట్లయితే వాళ్ళు రైతు సేవ కేంద్రాల పరిధి లో గల వ్యవసాయ సహాయకులు దగ్గరికి తమ ఆధార్ కార్డులు తీసుకొని వెళ్తే వాళ్ళకి ఎందుకు రావటం లేదు.తండ్రి పేర్లు మీద పొలం ఉండి.,పిల్లలు మ్యుటేషన్ చేయించు కోకుండా తమ ఆధార్ కార్డులు చనిపోయిన తండ్రులు పేరుకు లింక్ అయి ఉన్నాయి..ఇలా ఉన్న ప్రతి రైతుకు సచివాలయం లో ఉండే డిజిటల్ అసిస్టెంట్ దగ్గర అప్లికేషన్ పెట్టుకొని వీఆర్వో.,గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా కరెక్షన్ చేయించుకొని తహశీల్దార్ ద్వారా అప్డేట్ చేయించుకోవాలి..అప్పుడు మళ్ళీ గ్రీవెన్స్ నందు మన వ్యవసాయ సహాయకులు సరి చేసి పంపిస్తారు.,వాళ్ళందరికీ వెంటనే అన్నదాత సుఖీభవ డబ్బులు పడతాయి.,ఈ ప్రాసెస్ రైతులు అందరూ కంప్లీట్ చేసు.కోమని రైతులు వివరించటం జరుగుతుంది. ఈ పంట 2025., పంట వేసుకున్న ప్రతి రైతు.పంట నమోదు చేసుకోవాలి.ముఖ్యంగా వరి రాగులు వేసుకున్న రైతులు మీ వివరాలు వ్యవసాయ సహాయకులకి ఇస్తే వాళ్ళు ఆన్లైన్లో ఎంటర్ చేస్తారు.,ఈ విధంగా రైతుకు కావలసిన మిగతా పథకాలు గురించి కూడా వివరించటం జరిగింది.,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిరగాం నర్సింగరావు , ఏకలవ్య సీఈవో రత్నా కుమారి ,ప్రకృతి వ్యవసాయం ఐ సి ఆర్ పి దామోదరం,యూనిట్ ఇంచార్జి చిట్టిబాబు, ఎఫ్ పి ఓ తరుపున నాగరాజు.,గ్రామ వ్యవసాయ సహాయకురాలు పుణ్యవతి పాల్గొన్నారు.




## సొలభం సచివాలయ సిబ్బందికి ఘన వీడ్కోలు

**జి మాడుగుల నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా జీ మాడుగుల మండలం సొలభం పంచాయితీలో గొందిపాడు సచివాలయంలో గత ఐదేళ్లుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన సిబ్బందికి బుధవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయంలో విధులు నిర్వహించి ఇటీవల జరిగిన బదిలీల్లో బదిలీ అయినా సచివాలయ సిబ్బంది సేవలు అమోఘమని పంచాయతీ సర్పంచ్ ఐసరం హనుమంత రావు,ఎంపీటీసీ కూడా చిన్నారావు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ఐదేళ్లపాటు పంచాయతీలో ప్రజలకు అందించిన సేవలు అమోఘమని, మా కుటుంబ సభ్యులుగా మెలిగిన మీరు బదిలీ కావడం బాధాకరంగా ఉందన్నారు.
ఈ కార్యక్రమానికి. ఎస్ టి సెల్ ఉప అధ్యక్షులు ఎస్ చిట్టిబాబు కూటమి నాయకులు. సెగ్గే కొండలరావు, కే పిన్నయ్య, లకే బాలయ్య మాజీ ఎంపీటీసీ లకే బాలయ్య దొర , పంచాయితీ కార్యదర్శి చిన్నం నాయుడు ,వార్డ్ సభ్యులు, సచివాలయ సిబ్బంది,పీసా కమిటీ ఉపాధ్యక్షులు లకే రామకృష్ణ.కార్యదర్శులు,మాతే సోమయ్య , అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది,మాజీ వాలెంటీర్స్,పంచాయితీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## కుక్కల తరలింపు తీర్పు పరిశలిస్తా

### - అభ్యంతరాల నేపథ్యలో సుప్రీం చీఫ్ జస్టిస్ వెల్లడి

**న్యూఢిల్లీ,ఆగస్ట్13నీలగిరి వార్త ప్రతినిధి**

కుక్కల తరలింపు అంశపై సుప్రీం చీఫ్ జస్టిస్ సానుకూలంగా స్పందించారు. దీనిని సమీక్షిస్తానని వెల్లడించారు. దిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. దిల్లీ (ఉ।తె)లో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. దిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో దిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనదని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్ధార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు. దీంతో చీఫ్ జస్టిస్ గవాయ్ పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. తీర్పును సమీక్షిస్తానని ప్రకటించారు.

# సతీష్ నగర్ లో గుడి ని అడ్డం పెట్టుకొని రిజిస్ట్రేషన్ ప్లాట్లను కబ్జా చేస్తున్న కబ్జారాయుళ్ళు

**నీలగిరి వార్త ఆగస్టు 12 హైదరాబాద్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ మున్సిపల్ పరిధిలోని బౌరంపేట సతీష్ నగర్ లో సర్వేనెంబర్ 254 సర్వేనెంబర్ 260 వరకు ఉన్న ఫ్లాట్లలో ఒక ఫ్లాట్ ఆక్రమించుకొని బంగారు మైసమ్మ గుడి నిర్మించి మిగతా రిజిస్ట్రేషన్ భూమిని కబ్జా చేసేందుకు వివిధ రకాల ప్రయత్నాలు కొనసాగిస్తున్న కబ్జాదారులు ప్లాట్లు కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఫ్లాట్ ఓనర్లను బెదిరించి వాళ్లు నిర్మించుకున్న బేస్మెంట్ ను నిర్లక్ష్యంగా కూల్చివేసి కబ్జా చేయడానికి ప్రయత్నం చేసిన కబ్జారాయుళ్ళు 1985 లో ఏర్పడిన సతీష్ నగర్ అప్పట్లో పేద మధ్యతరగతి ప్రజలు చాలామంది ప్లాట్లను కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అయితే ఇప్పుడు అదే ఫ్లాట్లలో ఒక ప్లాట్ ను ఆక్రమించి బంగారు మైసమ్మ గుడి స్థాపించి మిగతా రిజిస్ట్రేషన్ ప్లాట్లను ఎలాగైనా దక్కించుకోవాలని కసితో కబ్జాదారులు చేలరేగిపోతున్నారు. అయితే ఇక్కడ ఫ్లాట్ కొనుగోలు చేసిన యజమానులు ఏదో విధమైన ఇల్లు కట్టుకుందామని పోతే లోకల్ నాయకులు గుండాల చేత బెదిరింపులకు దిగడం వాటిని కూల్చివేయడం చేస్తున్నారు. ఫ్లాట్ యజమానులందరూ కోర్టుకు వెళ్లి కోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకున్న కూడా కోర్టు ఆర్డర్ ను కూడా లెక్క చేయకుండా ప్రైవేట్ వ్యక్తులను పెట్టి డిమాలిష్ చేయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫ్లాట్ ఓనర్లు మీడియా ముందు వాపోయారు. ప్లాట్ నెంబర్ 27 యజమాని రామచంద్రయ్య అనే వ్యక్తి సుమారు 78 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తిని తన ప్లాట్ కాంపౌండ్ లో వాల్ నిర్మించుకుందామని సామాగ్రి వేసి పనులు చేస్తున్నప్పుడు భూకబ్జాదారులు ప్రైవేట్ వ్యక్తులతో వచ్చి కూల్చివేశారని ఫ్లాట్ యజమాని రామచంద్రయ్య వాపోయారు.తన సొంత రిజిస్ట్రేషన్ ఫ్లాట్లో కాంపౌండ్ వాల్ నిర్మిస్తే వచ్చి



డిమాలిష్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.కాంపౌండ్ వాళ్ళు నిర్మించి లక్షల రూపాయల నష్టపోతున్నామని ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేశామని తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాధికారులను ఫ్లాట్ ఓనర్లు వేడుకుంటున్నారు. ఈ విషయమై దుండిగల్ పోలీసు లను వివరణ కోరగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని కోర్టు నిర్ణయాన్ని స్వాగతించి మాకు న్యాయం చేయాలని రిజిస్ట్రేషన్ ప్లాట్ల ఓనర్లు మీడియాకు వేడుకున్నారు.

# రిజర్వేషన్ అనేది మా హక్కు

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు

**నీలగిరి వార్త ఆగస్టు 13 హైదరాబాద్**



చట్టసభల్లోనూ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీల రిజర్వేషన్ అనేది మా హక్కు అని ఎవడి దయాదాక్షిణ్యాలో ఎవరి భిక్షా మాకవసరం లేదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు.బుధవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీలు వివక్షతకు గురౌతున్నప్పటికీ బీసీల మధ్య ఐకమత్యం లేకపోవడం వల్ల ఇంతకాలం కేవలం ఏడు శాతం ఉన్న అగ్రవర్ణాల చేతిలో 93% బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు బానిసలుగా ఉన్నారని దేశంలోని ప్రధాన సంపద అంతా ఒక వర్గం చేతిలోనే ఉన్నదని మెజారిటీ ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఓట్లు వేసే యంత్రాలు మిగిలిపోయారు తప్ప స్వాతంత్ర ఫలాలు నేటికీ అందటంలేదని అనేక గిరిజన తండాలకు నేటికీ బస్సు సౌకర్యం లేక గర్భిణీ స్త్రీలు పడుతున్న అవస్థలు పత్రికల ద్వారా చూస్తున్నప్పటికీ పాలకులకు చీమకుట్టినట్టయినా లేదని, రాష్ట్ర మంత్రివర్గంలో కేంద్ర మంత్రివర్గంలోనూ బీసీలకు 42 నుంచి 50% వరకు రిజర్వేషన్లు కల్పించాల్సి ఉన్నప్పటికీ ప్రధాన మైన మంత్రి పదవులను అగ్రవర్ణాల వారే అనుభవిస్తున్నారని ఈ దేశంలోని భూములు, పరిశ్రమలు అంతా వారి గుప్పెట్లోనే ఉన్నాయని ఇప్పటికైనా బీసీలకు ద్రోహం చేస్తున్న ఒక జాతీయ పార్టీకి వ్యతిరేకంగా మౌనం వీడి పిడికిలెత్తి ఉద్యమించాలని ఆయన హితబోధ చేశారు.బీసీలకు మేమే మేలు చేస్తున్నామని స్వయం ప్రకటిత సంఘాల అధ్యక్షులు, తరచూ పత్రికా ప్రకటన గుప్పిస్తున్నారని ఎవరు బీసీల పేర్లు చెప్పుకొని కోట్ల రూపాయల ఆస్తులు గడించారో పెద్ద పెద్ద పదవులు అనుభవిస్తున్నారో బీసీలకు తెలుసని వారికి గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉన్నదని ఆయన హెచ్చరించారు.

# రెడ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖి

## అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నిరంతర వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ ఐ సి కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. రానున్న మూడు రోజులు సెలవులు ఉన్నందున అనంతగిరి కి పర్యాటకులు ఎవ్వరు కూడా రాకుడదని, అనంతగిరి ట్రెక్కింగ్ ను మూసి వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదికారులందరూ హెడ్ క్వార్టర్ మేంటైన్ చేయాలనీ, ఎలాంటి సెలవులు ఇవ్వడం జరుగదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున జిల్లా లో ప్రజలు ఎవ్వరు కూడా అత్యవసర మైతే తప్ప బయటికి రాకూడదని , ప్రజలకు , పశువులకు, ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా లో ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు.విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/ జంతువులు) జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.పశువులకు వ్యాదులు రాకుండా వెటర్నరి సిబంది అందుబాటులో ఉండి సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.పాఠశాలలు, హాస్టల్స్ తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు.పెద్ద ఎత్తున (15 సెంటీ మీటర్ల )వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, ఫంక్షన్ హాల్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటేగుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ



అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారికి ఆయన సూచించారు.రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్లో ఉండాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి , స్కూల్స్ , రెసిడెన్షియల్ లలో ఎలాంటి సమస్య రాకుండా చూడాలన్నారు.గజ ఈతగాళ్ళు, ఫిషర్ మెన్స్ ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారికి ఆదేశించారు.

జిల్లా లో 155 సబ్ సెంటర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్లు , అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ల లో యాంటి స్నేక్ వినాన్ (%ూూం%) మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ లో ఎ ఎన్ ఎం ద్వార ఇంజక్షన్ తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అధికారులు ,సిబ్భంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో జిల్లా లో ఎలాంటి ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరుగకుండా అన్ని శాఖల సమన్వయం తో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో కాజువే ల దగ్గరకు ప్రజలు ఎవ్వరు కూడా వెల్ల కుండ బారికేడ్స్ ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు. 72 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఏ సమస్య వచ్చిన రెండు బృందాలు రోప్ తో రెడి గా ఉంటారని తెలిపారు. ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు తో సమన్వయము చేసుకుంటామన్నారు.

వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ - 7995061192, 08416235291 కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. సమావేశం లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,ఆర్డి ఓ వాసు చంద్ర. ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బుధవారము సాయంత్రం స్వాతంత్య దినోత్సవ వేడుకలు కల్లెక్ట్రేట్ కార్యాలయ ఆవరణలో జరుపుటకు ఏర్పాట్లు చేయాలనీ, గ్రౌండ్ అంతా డస్ట్ వేసి చదును చేసి సిద్దంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు.

భారీ వర్షాల నేపథ్యంలో తేది:18-08-2025 నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్నిరద్దు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఎవ్వరు కూడా కల్లెక్ట్రేట్ కార్యాలయానికి రాకుడదని తెలిపారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్డి ఓ వాసు చంద్ర. ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండ సి ఎం ఆర్ ఎఫ్ నిధులు

## - ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి

**తాండూరు , ఆగస్టు 13 :**

పేదలకు అండ సి ఎం ఆర్ ఎఫ్ నిధులు అని ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూర్ మండల్ కాంజాపూర్ గ్రామానికి చెందిన పి. పార్వతమ్మ అనారోగ్యం తో మృతి చెందాగా కుటుంబానికి బుధవారం సీఎంఆర్ఎఫ్ ద్వారా విడుదలైన 60 వేల రూపాయల విలువైన చెక్కును హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయం లో పార్వతమ్మ కుమారుడు శివ కుమార్ కు చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి అందజేశారు. నిరుపేదలకు అండగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేరేషం తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల నిరోధకం పై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

## జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి తో కలిసి ప్రతిజ్ఞ చేశారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

"నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు. అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను."

ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్డి ఓ వాసు చంద్ర. ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నీలగిరి వార్త చౌడపూర్ మండల ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల అన్ని గ్రామస్తుల వాసులకు తెలియజేయునది ఏమనగా వాగులు వంకలు చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయడం మరియు కరెంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దు చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వద్దు రైతులు తమ పంట పొలాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించండి మీ కొత్తపల్లి జంబుల రాఘవేందర్



# చిన్నారుల పుట్టు వల్లెలు ఆశీర్వదించిన మాజీ మున్సిపల్ చైర్మను - కుడుముల సత్యనారాయణ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలా గౌడ్ ఫంక్షన్ హాల్లో సోమార్పేట్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ గొల్లెన మహేష్ కుమార్తె మరియు కుమారుడు పుట్టు వల్లేలు కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణచిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు క్యాస కిష్టయ్య, మాజీ జెడ్పిటిసి సామెల్తో పాటు స్థానిక నాయకులు, బంధువులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.



# మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కు వినతి పత్రం అందజేసిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్

**నీలగిరి వార్త ఆగస్టు 13 హైదరాబాద్**



సచివాలయం లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ ను తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నినతి పత్రం బుధవారం అందజేశారు,అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలన్నిరు,గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి గొర్రెలు మేకలు బర్రెలు 80% సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని. పాడి పశువులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కులని కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు మేకలకు పాడి పశువులకు నష్టపరిహారం ఇవ్వాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన వృద్ధులకి రూ,5000 పింఛన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు రూ,15 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని బిసి 42% రిజర్వేషన్ త్వరగా అమలుపరచాలన్నారు,స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల విద్యా ఉద్యోగాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని మండలానికి ఒక వారసంత నియోజకవర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్ జిల్లాకు ఒక మానస విక్రియ కేంద్రం కేటాయించ లని వినతి పత్రం అందజేశారు అనంతరం ఎస్సీ ఎస్టి మైనారిటీ సంక్షేమ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గొల్ల కురుమల సమస్యలపై తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు హరిబాబు యాదవ్,రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వర్షానికి తడవకుండా తన కారులో ఎక్కించుకొని తీసుకెళ్ళిన కలెక్టర్

- మఠంపల్లి,చౌటపల్లి చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి,రఘునాథపాలెం రోడ్డులో మఠంపల్లి బ్రిడ్జి వద్ద నీరు పొంగి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రఘునాథపాలెం వెళ్లే మోడల్ స్కూల్ విద్యార్థులు వాగు దాటేందుకు ఇబ్బంది పడుతున్న దృశ్యాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గమనించి తన కారులో ఎక్కించుకొని మఠంపల్లి మోడల్ స్కూల్ కు క్షేమంగా తీసుకెళ్లారు.రాత్రి వరకు వరద తగ్గకపోతే రాత్రికి భోజనం ఏర్పాటు చేసి వర్షం తగ్గిన తర్వాత వాహనం ఏర్పాటు చేసి విద్యార్థులను వారి ఇంటికి పంపించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పట్ల సూర్యాపేట జిల్లా కలెక్టర్ చూపించిన ప్రేమ,శ్రద్ధలపై పలువురు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.జిల్లా కలెక్టర్ స్వయంగా తన కారులో తీసుకు వెళ్లి పాఠశాలలో వదలడమే కాకుండా క్షేమంగా తిరిగి వారి ఇళ్లకు చేరేలా తీసుకున్న శ్రద్ధ నిజంగా గొప్ప విషయమని పలువురు ప్రశంసించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మేళ్లచెర్వు వెళ్లే రోడ్డు బ్రిడ్జిపై చెరువు నుండి నీరు ఉధృతంగా ప్రవహించటంతో ప్రజలను బ్రిడ్జిపై నుండి వెళ్లకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది అక్కడే ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ






# బీఈడీ కౌన్సిలింగ్ సీట్లపై ముక్కు పిండి వసూలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని బి ఈ డి కళాశాలలు సిండికేటుగా ఏర్పడి బీఈడీ కౌన్సిలింగ్ ద్వారా వచ్చిన మొదటి సంవత్సరం విదార్థుల నుండి మొదటి సంవత్సరం ఫీ 28000 రూపాయలు చెల్లిస్తేనే అడ్మిషన్ చేసుకుంటామని లేదంటే అడ్మిషన్ ఇవ్వమని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ తెలిపారు. నిబంధనలకు విరుధంగా వ్యవహరిస్తున్న చిన్మయి చంద్రమతి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ మరియు దేవరకొండ శాసనసభ్యులు పరిధిలోని మిగతా సిండికేట్ కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలోని డిటి కి వినతి పత్రం అందించారు. అనంతరం నల్గొండ జిల్లా కలెక్టర్ సీసీ ని చెరవాణి ద్వారా సమాచారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, డా.పంబల పర్వతాలు కాలే ప్రవీణ్, రామకృష్ణ , విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎస్సై అజ్మీనా రమేష్

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో కృషి చేయాలని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ తెలిపారు. బుధవారం స్థానిక శ్రీ క్రాంతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా బాధ్యత వహిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తమకు తెలిసిన సమాచారాన్ని సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ లో తెలుపుతామని చెబుతూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీ క్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుండిగళ్ళ అశోక్, ఏవో ఎర్రమద గోవర్ధన్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆలోచనల పట్ల విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలి

-చెడు ఆలోచనలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

-ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి.

తల్లిదండ్రుల కలలను, గురువుల నమ్మకాన్ని సాకారం చేయాలి.

భవిష్యత్తులో మంచి స్థాయికి చేరాలి.

మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగం కావాలి.

- కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**










నషా ముక్త్ భారత్ అభియాన్, మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణం కార్యక్రమంలో భాగంగా బుధవారం సూర్యాపేట పట్టణంలో గల జయ పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ హాజరై మాట్లాడారు. డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం అవుతామని, దృఢమైన సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం అవుతామని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన ఆలోచనలను, అలవాట్లను నియంత్రనలో ఉంచుకోవాలని, విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు, పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని తెలిపారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామని అన్నారు. యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని తల్లిదండ్రులు గురువుల మాటలు వింటూ వారి బాటలో పయనిస్తూ తమ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని అన్నారు, ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ చెప్పినట్లుగా దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉందన్నారు, ఆలాంటి యువత డ్రగ్స్ మత్తులో భవిష్యత్తు కోల్పోతున్నారు అన్నారు, డ్రగ్స్ మత్తులో యువశక్తి నిర్వీర్యం అవుతంది అన్నారు.. దేశ ప్రగతికి యువత పునాదని అన్నారు. యువత కష్టపడి చదవాలని తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని, చెడు మార్గంలో పయనించవద్దని కోరారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ కు బానిసలు కావద్దని ఎవరైనా చెడు మార్గంలో వెళ్తున్నప్పుడు తల్లిదండ్రులు దండిస్తారని, వారి మాటల విని చెడు స్నేహాలను వదులుకోవాలని అన్నారు. యువత కష్టాలను ఎదుర్కొని విజయాలు సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ఏపీజే అబ్దుల్ కలాం జీవితం సాధించిన విజయాల గురించి వివరించి విద్యార్థులను మోటివేట్ చేశారు. జీవితంలో ఒక ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు. మనం ఏదైనా సాధించాలంటే ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకుని క్రమశిక్షణతో కష్టపడాలని నీకు నీవే యుద్ధానికి తయారు కావాలని, మీ అందరిని మంచి పౌరులుగా చూడాలన్నది మా ఆశ ఆకాంక్ష అని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులది అయితే, సమాజంలో నేర ప్రవృత్తి కలిగిన వారిని సత్ప్రవర్తన కలిగిన పౌరులుగా మార్చడం పోలీసుల విధి అన్నారు.

మాదకద్రవ్యాల ప్రభావము సోషల్ మీడియా ప్రభావము రోడ్డు ప్రమాదాలు ఇలా సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సైలు ఏడుకొండలు,శివతేజ,డీ సిఆర్ బి ఇన్స్ పెక్టర్ హరిబాబు, పాఠశాల యజమాన్యం ప్రిన్సిపాల్ ఉపేందర్ ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# నాయి దొర డీజే సాంగ్ పోస్టర్ ను రిలీజ్

**దేవరకొండ నీలగిరి వార్త**

స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ ప్రొడ్యూసర్ మునిని యశ్వంత్ లక్ష్మణ ఆధ్వర్యంలో నాయి దొర డీజే రీమిక్స్ సాంగ్ పోస్టర్ ను రైటర్ సింగర్ యూట్యూబర్ వెంకటయ్య రగుడంపల్లి కలిసి బుధవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లో ఫోక్ యాక్టర్ మునిని అంజిబాబు నటించిన పాటలు ప్రేక్షకులందరిని, వీక్షకులందరిని బాగా అలరిస్తున్నాయని , అలాగే మునిని అంజిబాబు నాకు మంచి మిత్రుడు అని ఆయన ఎంతో శ్రమించి పాటల కోసం కష్టపడుతూ పాటలను దేవరకొండ ప్రాంతం కోసం దేవరకొండ పరిసర ప్రాంతాలలో ఉన్న లోకేషన్ లను చూపించడానికి ప్రయత్నిస్తున్న మునిని అంజి బాబుకు అభినందనందనలు అలాగే ఈ నాయి దొర డీజే పాట అందరినీ అలరించి విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మునిని అంజిబాబు ముందు ముందు ఇంకా ఎన్నో పాటలను, సమాజానికి ఉపయోగపడే షార్ట్ ఫిలిమ్స్ లాంటివి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ నిర్మాత మునిని యశ్వంత్ లక్ష్మణ, గద్దల పౌల్ రాజ్ , మునిని అంజన్ కుమార్ నీలగిరి వార్త రిపోర్టర్, నేనావత్ స్వామి నాయక్ చందంపేట క్రైమ్ మిర్రర్ రిపోర్టర్, బూషరాజు రాములు, బురక ప్రభు, పొట్ట లవన్ తదితరులు పాల్గొన్నారు..




# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

- వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రతి ఇంటిపై భారతీయ జాతీయ జెండా ఎగరాలని వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో కొత్త బస్టాండు వద్ద నుండి తిరంగా జండా ర్యాలీ నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చారిత్రాత్మక జెండాతో దేశ ప్రజల సంబంధం దూరంగా ఉండకుండా హృదయపూర్వక సంబంధం గా మార్చే ప్రయత్నంలో భాగమని అన్నారు. త్రివర్ణ పతాకం తమ ఇళ్ల పై ఎగురవేయటం ద్వారా ప్రతిఒక్కరిలో జాతీయభావం పెంపొందుతుందన్నారు. ప్రతి పౌరుడు లోతైన దేశభక్తిని రగిలించడానికి జాతీయ జెండా ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడానికి కృషి చేస్తుందని అన్నారు. అనంతరం కొత్త బస్టాండ్ , శంకర్ విలాస్ సెంటర్, కల్నల్ సంతోష్ బాబు విగ్రహం వరకు 104 అడుగుల భారీ జాతీయ జెండా తో జయ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ర్యాలీగా వెళ్లారు. ఈ ర్యాలీలో వి 104 ఏ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, వి 104 ఏ వాసవి యూత్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# పేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన చల్లా బ్రదర్స్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ మరియు ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో బీటెక్ లో చేరడానికి నిరుపేద కుటుంబానికి చెందిన ఎం మానస అనే విద్యార్థినికి 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అంద చేశారు... సూర్యాపేటకు చెందిన పేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి హైదరాబాదులో బీ.టెక్ లో సీటు రావడంతో ఖర్చుల నిమిత్తం సహాయం చేయవలసిందిగా ఆర్యవైశ్య జిల్లా మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ను సంప్రదించగా చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మి ప్రసాద్ లు, బీటెక్ చదవడానికి ఎం మానసకి 5,000 రూపాయల సహాయాన్ని బుధవారం నాడు అందజేశారు... ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మిప్రసాద్, సిపిం పార్టీ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ,మట్టపెల్లి సైదులు,పాల్గొన్నారు



# భవిత సెంటర్లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**



పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని దేవర కొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ మునిసిపాలిటీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు. దేవరకొండ పట్టణంలోని జూనియర్ కాలేజీలో గల పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భవిత సెంటర్ వద్ద ప్రజా ప్రతినిధులు, అధికారులతో బుధవారం కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉద్యమంలా జరుగుతోందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి , ఎంఈఓ మాతృనాయక్, ఉపాధ్యాయులు పాండు నాయక్, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ , మున్సిపల్ కమిషనర్ వై . సుదర్శన్ , మాజీ సర్పంచ్ పున్న . వెంకటేశ్వర్లు, సైదులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# మద్దిరాలలో ఘనంగా బోనాల పండుగ

- బోనాలు అంటే భోజనం అని అర్థం ఇది అమ్మవారికి నైవేద్యంగా సమర్పించే భోజనం అమ్మవారికి ఇష్టమైన కొత్త కుండలో వండిన అన్నం బెల్లం పాలు పెరుగు వంటి పదార్థాలను నింపి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు

**మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు14**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో ఘనంగా బోనాలు పండుగ నిర్వహించడం జరిగింది మండల కేంద్రం మద్దిరాల గ్రామంలో బుధవారం బోనాల పండుగ డప్పు చప్పుల్లతో బేరీ వాయిద్యాలతో శివసత్తుల పూనకాలతో పోతరాజు విన్యాసాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ బోనాలు ఇది హిందువులు జరుపుకునే పండుగ బోనాలు అమ్మవారికి అంకితం చేయబడిన పండుగ భక్తులు అమ్మవారిని తమ గ్రామాన్ని కుటుంబాన్ని చల్లగా చూడమని వేడుకుంటారు ఈ పండగ ద్వారా ప్రకృతిని శాంతింపజేసి కరువు వరదలు అంటూ వ్యాధులు వంటి వాటి నుండి తమను తాము కాపాడుకోవాలని కోరుకుంటారు ఈ పండుగలో సొంత కూతురుగా భావించి ఆమెకు ఇష్టమైన కొత్త కుండలో వండిన అన్నం బెల్లం పాలు పెరుగు వంటి పదార్థాలను నింపి వాటిని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు ఈ నైవేద్యాలను బోనం అంటారు ఈ పండుగను తెలంగాణ ప్రజలు జరుపుకుంటారు



# మత్తు పదార్థాలకు బానిస కావొద్దు దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త

గంజాయి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల వినియోగం , నిర్మూలన పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే అవగాహన ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, అధ్యాపకులు జయప్రకాష్ నారాయణ నరసింహ, సాయిలు ,వెంకటేశ్వర్లు, పార్థసారథి, శ్రీదేవి, సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పంబాల పర్వతాలను సన్మానించిన ఎమ్మెల్యే

దేవరకొండ నీలగిరి వార్త

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో "పంబ ప్రదర్శన కళ %-% సాహిత్య, సాంస్కృతిక, సామాజిక అంశాల అధ్యయనం" అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తి చేసి, ఇటీవల తన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించిన పంబాల పర్వతాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ పంబాల పర్వతాలకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ జానపద కళలపై, ముఖ్యంగా సామాజికంగా వెనుకబడి, అనాదరణకు గురైన సమూహాలపై జరిగే ఇలాంటి పరిశోధనలు భవిష్యత్తు తరాలకు చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చేరవేస్తాయని అన్నారు. పర్వతాలు కృషి మరింత విస్తరించి, ఇతర పీడిత వర్గాల సాహిత్య, కళా చరిత్రలు వెలుగులోకి తీసుకురావాలని ఆయన అభిప్రాయపడ్డారు.అంతేకాక, త్వరలోనే పంబాల పర్వతాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాలో ఉన్నత స్థానాన్ని పొందాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పర్వతాలు నుంచి పరిశోధనలు, పబ్లికేషన్లు, పుస్తకాల రూపంలో వెలువడి, విశ్వవిద్యాలయ స్థాయి పరిశోధనలో మార్గదర్శకంగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, కళాకారులు పాల్గొన్నారు.



# అసభ్య పదజాలంతో దుర్భాషలాడిన పంచాయితీ కార్యదర్శి పై ఫిర్యాదు

మిర్యాలగూడ/ నీలగిరి వార్త/ ఆగస్టు 13

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి పై వేములపల్లి గ్రామ తాజా మాజీ పదవ వార్డ్ మెంబర్ పుట్టల సందీప్ బుధవారం సబ్ కలెక్టర్, పంచాయతీరాజ్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.వి వరాల్లోకెళితే వేములపల్లిలో బోనాల పండుగ సందర్భంగ స్థానిక పెద్దమనుషులు కొంతమంది చందాలు వేసి పండుగను జరిపించడం జరిగిందని.ఇట్టి విషయమై పుట్టల సందీప్ పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేసి దాతల పేర్లు గ్రూపులో పెట్టగలరు ఊరిలోని పెద్దమనుషులు చూస్తారు అనగ అసభ్య పదజాలంతో దూషించారని ఇట్టి విషయమై పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని సందీప్ అన్నాడు



# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి జిల్లా కలెక్టర్

- పాలకీడు మండల కేంద్రంలో ఎంపీ తండా కల్మెట్ తండాను పరిశీలించిన

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నీలగిరి వార్త పాలకీడు

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గుండె బోయిన గూడెం గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.రాత్రి కురిసిన వర్షంతో చెరువులు నిండిపోవడంతో వరద నీరు రోడ్డుపైకి ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో నర్లింగల గూడెం గ్రామం నుండి గుండె బోయిన గూడెం వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారి రాకపోకలు నిలిచిపోయాయి. అటు బాపన కయ్య వాగు కూడా చుట్టుముట్టడంతో ఆ గ్రామ ప్రజలు బయటకు వెళ్లే మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమయంలో అత్యవసర ఆరోగ్య సమస్యలు ఎదురైతే తమ పరిస్థితి ఏందంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి ప్రధాన రహదారిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించి బాపన కయ్య వాగు పై కొత్త బ్రిడ్జి ఏర్పాటు చేస్తే జాన్ పహాడ్.జోహార్ లాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు కూడా ఇది ఉపయోగపడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో గుండె బోయిన గూడెం గ్రామస్తులు జాన్ పహాడ్ చేరుకునేందుకు వీలుంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి స్పందించి జిల్లా యంత్రాంగంతో విచారణ జరిపి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారి ఈ సమస్య తలెత్తుతుందని గ్రామస్తులు చెపుతున్నారు. ఈ విషయం తెలిసిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వరద ముంపు ప్రాంతాలను పాలకీడు మండలంలో ఉన్న మిగడంపాడు తండా, కల్మెట్ తండాలను పరిశీలించి అక్కడున్న పరిస్థితులను తెలుసుకున్నారు. పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండండి మీకు ఏమైనా సహాయం అవసరమైతే వెంటనే అందుబాటులో ఉన్న, మండల ఎంపీడీవో, ఎమ్మార్వో, కరెంటు డిపార్ట్మెంట్, అగ్రికల్చర్, పోలీస్‌వారికి తెలియపరచండి. మీరు కూడా ఇక్కడ పరిస్థితిని ఇప్పటికప్పుడు తెలుసుకోండి అని అధికారులకు సూచించారు.
ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, పాలకీడు ఎంపీడీవో గీత, పాలకీడు తాసిల్దార్ కమలాకర్, మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మొక్కలు పెంచి ప్రకృతిని కాపాడుదాం

14వ,వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోల్లపూడి యోహాన్

నీలగిరి వార్త హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 14వ,వార్డులో బుధవారం వార్డు ఇన్చార్జి కోల్లపూడి యోహాన్,వార్డు అధికారి,పెద్దల చేతుల మీదుగా మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం హుజూర్ నగర్ పట్టణం మున్సిపాలిటీ పరిధిలో 14వ,వార్డులో ఇంటికో మొక్క పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి కోల్లపూడి యోహాన్ ,వార్డు పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటికో మొక్కను నాటాలని, ఆరోగ్యవంతమైన స్వచ్ఛమైన గాలిని ఆస్వాదించాలని,చెట్లు పెంచడం ద్వారా పక్షులు, ప్రకృతిని కాపాడిన వారిని అవుతామని,ముందు తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించిన వారమౌతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధికారి చంద్రకళ,ఆర్పి ఇందిరాల నళిని,వార్డు పెద్దలు నమోదు లక్ష్మాచారి,బండి నాగేశ్వరరావు, కోల్లపూడి సాగర్, కోటేశ్వరరావు,గొర్రె నరసింహారావు,లిక్కి రామకృష్ణ, నరసింహారావు, మహిళలు అంజమ్మ,అమృత,భద్రమ్మ,వెంకమ్మ, సుజాత,పెద్ద బుజ్జి, రోషమ్మ, మనమ్మ, సంధ్య,సరోజనమ్మ,సైదమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీలలో హుజూర్ నగర్ చిన్నారుల ప్రతిభ పలువురి అభినందనలు

నీలగిరి వార్త హుజూర్ నగర్







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాఠశాల ప్రవేశ పరీక్షలో భాగంగా హకీంపేట్,కరీంనగర్,ఆదిలాబాద్ లలో నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి ఎంపిక విధానంలో భాగంగా నిర్వహించిన అర్హత పరీక్షలలో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు తమ ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

మొత్తం 320 మంది విద్యార్థులు ఈ పరీక్షలలో పోటీ పడగా సూర్యాపేట జిల్లా నుంచి మొదటి దశలోనే అర్హత పొందడం జరిగింది.రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలలో విజయం సాధించిన కోలపూడి శ్రీమాన్,పంగ శ్యామ్ కుమార్,కోల్లపూడి తమన్ లు తమ అత్యంత ప్రతిభను చాటుకొని పలువురు విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచారు.ఈ బాలురను పలువురు పట్టణ ప్రజలు అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో హుజూర్ నగర్ పట్టణాన్ని ప్రథమ స్థాయిలో నిలిపి,తల్లిదండ్రులకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని చిన్నారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# రేజాంగ్ లా కలశ యాత్ర కు విజయవంతం అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండ మల్లేశ్వరి యాదవ్

దేవరకొండ నీలగిరి వార్త

యాదవుల రేజాంగ్ లా కలశ యాత్ర దేవరకొండకు రావడంతో యాత్రను విజయవంతం చేసిన యాదవ సోదరులకు సోదరీమణులకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు అఖిలభారత యాదవ మహాసభ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు , దేవరకొండ పట్టణ 20వ వార్డు మాజీ కౌన్సిలర్ కొంఢ్ర మల్లేశ్వరి యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో యాత్రకు బ్రహ్మరథం పట్టి దేవరకొండ పట్టణం లో జరిగిన యాత్రలో పాల్గొనడంతో పాటు యాదవుల ఐక్యతను చాటారని తెలిపారు.అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కన్వీనర్ జక్కుల శ్రీనయ్య యాదవ్ నేతృత్వంలో సాగిన ఈ కలశయాత్ర పది కాలాలపాటు గుర్తుండి పోయే విధంగా జరిగిందని తెలిపారు. ఇది చరిత్రత్మకమైన ఘట్టంగా చరిత్రకు ఎక్కుతుందని ఆమె తెలిపారు. మద్దెలమ్మ దేవాలయం వద్దకు చేరుకోగానే ఆమె పూలమాలలు వేసి స్వాగతం పలికారు.అమరులైన ఎందరో యాదవ వీర జవానులకు స్మరించుకోవాలని పేర్కొన్నారు. దేశంలో కూడా రాష్ట్రంలో జిల్లాలో యాదవ పిలుపు మేరకు జరిగేటువంటి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం పిఏసిఎస్ చైర్మన్ కొండ శ్రీశైలం యాదవ్, ముత్యాల సర్వయ్య యాదవ్ , కొంఢ్ర సుర్జిత్ యాదవ్, కొంఢ్ర మహేష్ యాదవ్, ముత్యాల రవి యాదవ్, జక్కుల రాజేశ్వరి, నల్లబోతు అనంత కడారి కలమ్మ , నల్లబోతు నాగసింహ యాదవ్, మాజీ వార్డు సభ్యురాలు బచ్చన మోని యాదమ్మ యాదయ్య యాదవ్ ,గడ్డం వెంకటయ్య యాదవ్ ,శవ్వ నారయ్య యాదవ్ ,శవ్వ వెంకటయ్య యాదవ్, సలేశ్వర్ యాదవ్, ఎం .పెద్దలు యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షుడు శవ్వ వెంకటయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# మునగాల సిపిఎం పార్టీ మండల కమిటీఆధ్వర్యంలో ఘనంగా కామ్రేడ్స్ సీతారాం ఏచూరి జయంతి వేడుకలు

భారతదేశ రాజకీయాల్లో పరిపూర్ణ ప్రజాస్వామ్యవాది పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ సీతారాం ఏచూరి

సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 13

మునగాల:భారతదేశరాజకీయాల్లో పరిపూర్ణ ప్రజాస్వామ్యవాది పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మండల కేంద్రం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ కామ్రేడ్ సీతారాం ఏచూరి జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు హాజరై మాట్లాడారు, దేశం గర్వించదగ్గ నాయకుడు సీతారాం ఏచూరి అని రాజకీయాలు ఏమైనా సమస్యల ప్రతిపాదికన చట్టసభల్లోను అదేవిధంగా పార్లమెంట్ బయట అణగారిన వర్గాల కోసం భారత రాజ్యాంగ విలువలు కోసం, రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం రాజ్యాంగ పరిరక్షణకై కట్టుబడి పని చేశారని తెలిపారు.
సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన దళిత గిరిజన వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడినడ వ్యక్తి సీతారాం ఏచూరి అని పేర్కొన్నారు. వివిధ భావాలు, సిద్ధాంతాలు ఉన్న రాజకీయాల్లో అందరినీ కలుపుకొని సమస్య పరిష్కారమే లక్ష్యంగా ఉమ్మడి పోరాటం చేశారని కొనియాడారు .విద్యార్థి దశలోనే జేఎన్టీయూ నాయకుడిగా ఇందిరా గాంధీ నిలదీసి వీసీ పదవికి రాజీనామా చేయించారని, విద్యార్థి నాయకుడిగా అందరికీ విద్యానదించాలనే పోరాటాన్ని దేశవ్యాప్తం చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు బచ్చుకూర స్వరాజ్యం, షేక్ సైదా,జూలకంటి విజయలక్ష్మి,మండలకమిటీ సభ్యులు మండవ వెంటాద్రి,వీరబోయిన వెంకన్న, రామకృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి, ధ్యే లక్ష్యంగా ముందుకు సాగాలి సిఐ

నాంపల్లి నీలగిరి వార్త ఆగస్ట్ 13:




మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, విద్యే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. రాజు, ఎస్ఐ యం. శోభన్ బాబులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. నేటి సమాజంలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటి దుష్ఫలితాలు బంగారు భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో ఆశలతో పెంచి పెద్ద చేశారని, విద్యే లక్ష్యంగా ముందుకు సాగి, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో బంగారు బాటలు వేసుకోవాలని, కుటుంబ పోషణకు సహాయకులుగా ఎదగాలని ఆశిస్తుంటారని, అటువంటి కుటుంబాల్లో నుండి వచ్చిన విద్యార్థులు తెలిసో, తెలియకో మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కావద్దని కోరారు. ప్రస్తుత సమాజంలో గంజాయి, మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా యువత వినియోగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని అన్నారు. ముందు జాగ్రత్తగా విద్యార్థులు వాటికి దూరంగా ఉండి, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విఅనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రిన్సిపల్ సామల వెంకటేశ్వర్లు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ఇన్చార్జి ప్రిన్సిపల్ చిలుకూరి రామేశ్వరీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

## - ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సైలెన్సర్లు మార్పు చేసి వాహనం నడిపితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ హెచ్చరించారు. వరంగల్ ట్రై సిటీ లోని వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నఅధిక శబ్దం వచ్చే సైలెన్సర్లతో రాకెట్ నమూనాతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ట్రాఫిక్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన పైలాన్ బుధవారం ట్రాఫిక్ ఏసీపీ ఆవిష్కరించారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను నేరమని యువతకు గుర్తు చేసేందుకుగాను స్వాధీనం చేసుకున్న సైలెన్సర్లతో రాకెట్ పైలాన్ ఏర్పాటు చేయడం జరిగిందని. ఇప్పటి వరంగల్ వరకు ట్రై సిటీ పరిధిలో 2024 సంవత్సరం లో మొత్తం 1246 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో హన్మకొండ లో 557, వరంగల్ 335, కాజీపేట లో 354 సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకోగా, 2025 ప్రారంభం నుండి ఇప్పటి వరకు ట్రాఫిక్ పోలీసులు 592 సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో హన్మకొండ 242, వరంగల్ 85, కాజిపేట లో 265 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏసీపీ పేర్కొన్నారు. ఇపైలాన్ ఆవిష్కరణ కార్యక్రమంలో హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి పాల్గొన్నారు.




# నగరం లో ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.

## రూ.158 కోట్ల తో ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగరం లో ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. బుధవారం వరంగల్ నగర పరిధి చింతల్ మైసమ్మ గుడి వద్ద డ్రైన్ వాటర్ పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వరంగల్ నగరం లోని డి కే నగర్, ఏం ఎన్ నగర్, లెనిన్ నగర్, అగర్తల, గిరిప్రసాద్ నగర్ శివ నగర్ ప్రాంతాలు ముంపునకు గురికావడం జరిగిందని అట్టి ప్రాంత వాసుల కోసం ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని సురక్షితం గా ఉంచడం జరిగిందని,ఇట్టి కేంద్రాల్లో వారికి మంచి నీరు, ఆహారం అందజేస్తున్నామని ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని ఇందుకు శాశ్వత పరిష్కారం గా భద్రకాళి బండ్ ప్రాంతం లో రూ.158 కోట్ల వ్యయం తో పనులు పూర్తయితే ఈ పరిస్థితి తలెత్తే అవకాశం ఉండబోదని అట్టి పనులు పురోగతిలో ఉన్నాయని నీరు బయటకు వెళ్లుటకు గేట్ లను ఏర్పాటు చేసినట్లయితే ఇబ్బందులు తొలగి పోతాయని, బల్దియా నియోజకవర్గ పరిధి లో గల వర్ధన్నపేట, వరంగల్ (పశ్చిమ) పరకాల లను జోన్ లుగా విభజించి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యు జీ డి తో పాటు స్ట్రాం వాటర్ లకు సంబంధించి డి పి ఆర్ సిద్ధం చేయాలని సూచించడం జరిగిందని జోన్ ల వారిగా గాని ఏది ముఖ్యమైతే దాన్ని పరిగణ లోకి తీసుకోవడం జరుగుతుందని ఇందుకోసం శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులం అందరం కలిసి ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లడం జరుగుతుందని మేయర్ అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షం వల్ల నగర పరిధి లో 30 కి పైగా కాలనీలు సుమారు వెయ్యి కుటుంబాలు ముంపు తీవ్రతను ఎదుర్కొన్నాయని వారికి పునరావాసం కల్పించడానికి నగరం లో 6 ప్రాంతాల్లో షెల్టర్ హోమ్స్ ఏర్పాటు చేశామని గత రాత్రి నుండి భారీ వర్షాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు లేవని పునరావాస కేంద్రాలలో ఆహారం మంచి నీటితోపాటు బ్లాంకెట్లను కూడా అందజేస్తున్నామని, ఈ నెల 16 వరకు భారీ వర్ష సూచనలు ఉన్నాయని ఇందుకోసం బల్దియా అధికారులు సిబ్బంది అందుబాటులో ఉన్నారని టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని జవాన్ లతో పాటు ప్రత్యేకం గా మాన్ సూన్ బృందాలు ఫీల్డ్ లో పనిచేస్తున్నాయని అవసరమున్న చోట్ల జెసిబి లతో కచ్చా కాలువల.ద్వారా నీటిని తరలిస్తున్నామని ఏదైనా ఫిర్యాదు వచ్చినప్పుడు అధికారులు వెంటనే స్పందిస్తున్నారని సోమవారం అర్థ రాత్రి రెండు గంటలు కురిసినభారీ వర్షానికి 27 సెం.మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందని సమస్యను అధిగమించడానికి స్ట్రాం వాటర్ డ్రైన్ ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రజా ప్రతినిధుల సహకారం తో స్ట్రాం వాటర్ డ్రైన్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, రైల్వే ట్రాక్ నుండి నీరు వెళ్ళిపోవడానికి 12 వెంట్స్ సరిపోవడం లేదని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు డి ఈ లు రవి కిరణ్ మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - డాక్టర్ శ్రీధర్ సుమన్ డి ఐ ఈ ఓ వరంగల్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్థానిక ఏవి వి మాల్ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేడు మత్తు పదార్థాల వ్యతిరేకంగా "నష ముక్త్ భారత్" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ సుమన్ గారు విద్యార్థులను ఉద్దేశం మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని తద్వారా తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో, పట్టుదలతో, లక్ష్యం సాధించి ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ భూజేందర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ అధికారి కోడి మాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ వి వి కళాశాల విద్యార్థులు అన్నిరంగంలో ముందుంటారని ముఖ్యంగా సమాజ రుగ్మతలపై ప్రజలకు చైతన్య, అవగాహన కార్యక్రమాలు కలిగిస్తారని ఈ "నష ముక్తు భారత్ "లో మా విద్యార్థులు పాల్గొని చుట్టుపక్కల వారికి కూడా మత్తు పదార్థాల యొక్క అనర్థాలను తెలియజేపి ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినచో కలిగినచో వారి యొక్క ఇన్ఫర్మేషన్ స్థానిక అధికారులకు తెలియజేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డ్రగ్ వ్యతిరేక పోస్టులను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టరే ఎస్ అనిత ,సంజీవ, డాక్టర్ శ్రీధర్ ,సప్న ,డాక్టర్ బి గోపి విద్యార్థులు సన, సహిస్తా, దేవిశ్రీప్రసాద్, సాకేత్, నవ్య, రాజకుమార్ ,చిరంజీవి, దస్తగిరి, సాత్విక్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నల్లబెల్లి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి సిఐ సాయి రమణ, నల్లబెల్లి, ఖానాపూర్ ఎస్.ఐలు గోవర్ధన్, రఘుపతి పాల్గోన్నారు.




# కేంద్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శిసంజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో కేంద్రీయ విద్యాలయంతో పాటు జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని బుధవారం ఢిల్లీలో కేంద్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ ని కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కోరారు. భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉంటారని, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. కేంద్రీయ విద్యాలయం వస్తే స్థానిక పిల్లలకు మంచి విద్య అందుతుందని తెలిపారు. ఉద్యోగుల బదిలీల కారణంగా చదువులో అంతరాయం లేకుండా ఉంటుందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే జయశంకర్ భూపాలపల్లిలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని ఎంపీ డా. కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి జిల్లా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడి ఉందని, జిల్లాలో ఇప్పటివరకు నవోదయ పాఠశాల లేకపోవడంతో ప్రతిభావంతులైన పిల్లలు మంచి రెసిడెన్షియల్ విద్యకు దూరమవుతున్నారని ఎంపీ డా. కడియం కావ్య విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ కి వివరించారు. జిల్లాలో నవోదయ పాఠశాల వస్తే గ్రామీణ పిల్లలకు మంచి అవకాశాలు లభిస్తాయని, జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన స్థలం సదుపాయాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారి విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఈనెల 16న హనుమకొండలో యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొల్ల,కురుమల సాంస్కృతిక సమ్మేళనం,శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం హనుమకొండ రామ్ నగర్ లోని బీసీ భవన్ లో యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్, మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మ అష్టమి వేడుకల పోస్టర్ ను ఆస్కరించారు అనంతరం విలేకరుల సమావేశంలో సుందర్ రాజు యాదవ్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గొల్ల కురుమల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసాము. ఈ ఈ వేడుకలు ఆగస్టు 16వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు శోభాయాత్ర తో మొదలై జానపదల ఆటపాట, గోపూజ, శ్రీకృష్ణుడికి డోలారోహణం లో కాళోజీ కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు చివరగా ఉట్టి కొట్టే సంబరాలతో ముగుస్తాయని తెలిపారు. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుండి కృష్ణ భక్తులతో పాటు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సుందర్ రాజ్ యాదవ్ తో పాటు కన్నబోయిన రాజన్న, గిరిబోయిన రాజన్న అఖిల భారత యాదవ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ బొంగు అశోకు సిద్ధిరాజు చందర్ యాదవ్ బుట్టి శ్యామ్ యాదవ్, దూడ యాదవ్, బొంగు రాజ్ యాదవ్, బిక్షపతి యాదవ్, కనకరాజు యాదవ్, వేల్పుల కుమార్ యాదవ్, ఏ. కుమార్ యాదవ్, సమావేశంలో పాల్గొన్నారు.






# చట్టసభలకు నోచుకోని కుమ్మరి కులస్తులు

## రాజకీయంగా చైతన్యవంతం కావాలి

## మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు

ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 13

: శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ,శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజకీయ చైతన్య సమావేశనికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 16 సార్లు ఎన్నిక నిర్వహించినప్పటికి చట్ట సభలకు ఒక్క కుమ్మరి కులస్తులను కూడా పంపించుకోలేకపోయామన్నారు అన్ని రాజకీయ పక్షాలు కుమ్మరి కులస్తుల పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరించాయన్నారు ఎమ్మెల్యేల కోటాలో జరిగిన వాస్తవ పరిస్థితులను సభలో వచ్చిన వారందరికీ కూలంకుషంగా విశదీకరించారు. కుమ్మరి కులంలో పుట్టి 1.04 జనాభా శాతం ప్రకారం ఉన్న తెలంగాణ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కూడా అసెంబ్లీకి అడుగుపెట్టకపోవడం గురించి పూర్తిగా వివరించి రాజకీయంగా ఏ విధంగా ఎదగాలి అని పలు సూచనలు చేశారు. బీసీ టైమ్స్ లీడర్ సంఘపు సూర్యారావు గారు మాట్లాడుతూ సంఘంలో విద్య అనేది చాలా ముఖ్యమని విద్యతోటి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్ని విధాలుగా ఆలోచిస్తారని తెలిపారు. మట్టి మనుషులు పత్రిక ఎడిటర్ మాట్లాడుతూ కుల సంఘ అభివృద్ధికి ఏ విధంగా పాటుపడాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కుమ్మరి కులంలో పుట్టిన ప్రతి ఒక్కరూ విద్య పరంగా ఎదగాలని ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఐఐఎం చదువుకునే కుమ్మరి కులస్తుల విద్యార్థిని విద్యార్థులకు ఏ ఆర్థిక సహాయం కావాలన్నా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చేయూతనిస్తుందని తెలియజేశారు. దరిపల్లి విద్యాసంస్థల్లో ఉచిత విద్యాబోధన, భోజనవసతి సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ, కొత్తగూడెం జిల్లా నాయకులు బాడిశ శంకర్రావు గారు, మల్లెల రామనాథం అడ్వకేట్ ఓరుగంటి శేషగిరిరావు, అడ్వకేట్ మామిడి హనుమంతరావు, ఖమ్మం జిల్లా నాయకులు శనిగరం ఉపేందర్ గారు శనిగారపు సత్యనారాయణ గారు, శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ కార్యవర్గ సభ్యులు కార్యదర్శి విలాసాగారపు ప్రసాద్ ,





ట్రెజరర్ కొలిచలం చిరంజీవి, రాచర్ల రాజు, అలాగే శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి మొగలిచెర్ల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి దరిపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి గుమ్మడేల్లి సైదారావు, సమన్వయకర్త సర్వయ్య, గౌరవ సలహాదారులు పోలూరి పరశురాములు, పోరల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన వనజీవి జానమ్మ ను తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# స్వర్ణ గణపతిగా శ్వేతార్క గణపతి దర్శనం

## - 254 కిలోల తేనెతో మహా మధురాభిషేకం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణలో ఎక్కడ లేనటువంటి రీతిగా కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో 254 కిలోల తేనెతో సంకష్టహర చవితి పర్వదినమూనా విశేష అభిషేకాన్ని నిర్వహించారు ఈ మధురాభిషేకం చేస్తున్న సమయంలో స్వామి వారు ఒక క్షణం పాటుగా బంగారు వర్ణంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ యొక్క దర్శన నిమిత్తమై భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి బంగారు వర్ణ శ్వేతార్క గణపతి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకము అనంతరం ప్రాతక్కాల అర్చన పూజ, సిద్ధి బుద్ధి సమేత శ్వేతార్క గణపతి స్వామి వారి కల్యాణ మహోత్సవం అనంతరం నిత్య సహస్ర మోదక సహిత రుద్రమనము మరియు నిత్య వారోత్సవ మహర్చన సాయంత్రం ఐదు గంటలకు నిత్య మాసొచ్చావ గణపతి హోమం సాయంకాల ప్రదోషకల పూజ నిర్వహించుకుని అనంతరం సంకష్టహర చవితి వ్రతాన్ని అభిషేకాన్ని పూజలను ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయనికి ముఖ్య అతిథులుగా నర్సంపేట్ మిషన్ భగీరథ ఏఈ శిరీష, వర్షిని పాల్గొన్నారు స్థానిక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.రాము పాల్గొన్నారు బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ మరియు బ్రహ్మశ్రీ అయినవాళ్లు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు హరికృష్ణ స్వామి ఆనంద్ కుమార్ త్రిపాఠి మనోజ్ త్రిపాఠి రోహిత్ ఉపాధ్యాయ శివం దువ్వేది టం టం దయాకర్ స్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు జరిగాయి అనంతరం భక్తులందరికీ స్వామివారి మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ అభిషేకం చేసిన తేనెను వితరణ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. రాత్రి 11 గంటల వరకు దేవాలయం తెరిచి ఉండడం గర్వకారణం అని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుదీర్, పిఆర్ఓ మణిదీప్ గంటా శ్రీనివాసరావు ఎలక్ట్రిషన్ శ్రీనివాస్ పద్మ వనమాల పద్మ కేత శ్రావణి తదితరులు పాల్గొన్నారు నేరెళ్ల రాధా అయితా ఉమాదేవి లక్ష్మీ కల్పన అరుణాదేవి గంటా సీనమ్మ సుజాత సునీత విజయ్ కోటి భాగ్యలక్ష్మి కవిత వెంకట సాయి తేజ సాయిరాం గౌతమ్ రాజన్ బాబు స్వరూప్చంద్ కమటాల భాస్కరరావు తుమ్మ శ్రీనివాస్ దేవులపల్లి సదానందం బిట్ల వెంకటేశ్వర్లు చికోటి రాహుల్ పాక పవన్ పాక సాత్విక్ హర్ష రిత్విక్ హర్షన్ తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ రోజున ఉదయం శరత్ మ్యాచ్ విజన్ వారి నేత్వర్యంలో ఉచిత కంటి పరీక్ష కూడా నిర్వహించడం జరిగింది. సుమారు



వందమంది పైగా భక్తులు ఉచితంగా కంటి పరీక్షలను చేసుకోవడం జరిగింది.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) ఉమ్మడి

## వరంగల్ జిల్లాల కమిటీ సభ్యుల సమీక్ష సమావేశం

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) నర్సంపేట పట్టణంలోని కార్యాలయ ఆవరణలో జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 16న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) హన్మకొండ జిల్లా చైర్మన్ పద్మ మహిపాల్ అధ్యక్షతన హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ (కేయూ) క్రాస్ రోడ్డు వద్ద ఎల్ఐసి భవనం వెనక ఉన్న ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా నేషనల్ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, విశిష్ట అతిథులుగా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు బాబు యాదవ్, తెలంగాణ స్టేట్ చైర్మన్ నక్క గంగారాం, తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సందీప్ రావు, స్టేట్ జనరల్ సెక్రటరీ నాగరాజ్ చౌహాన్, ముఖ్య సలహాదారులు దుర్గణాల రాజేశ్వరరావు, స్టేట్ కన్వీనర్ విశ్వనాథుల రమేష్, స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ సౌమ్యశ్రీ, నార్త్ జోన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రావు లు హాజరవుతున్నారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల చైర్మన్ లతో పాటు కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భేతి భాస్కర్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మద్దెల శ్యామ్ కుమార్, గుండు బాబ్జీ, కర్రి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# యువత దేశానికి ఆదర్శంగా నిలవాలి - ఎస్సై జి. హరిత

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 13.

యువత దేశానికి ఆదర్శంగా నిలవాలని ముదిగొండ ఎస్సై జి. హరిత అన్నారు. స్థానిక ముదిగొండ పోలీస్ స్టేషన్ సిఐ వడ్డేపల్లి మురళీ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాలు గంజాయి, మత్తు పదార్థాలు, మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్ పై ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై జి. హరిత ఈ అవగాహన సదస్సులో మాట్లాడుతూ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు, మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్ నిర్మూలన కొరకు ప్రజలు అందరూ సహకరించాలని అన్నారు. సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి కాపాడవచ్చున్నారు. ఎవరైన గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అమె కొరారు. సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. సైబర్ క్రైమ్ పై మాట్లాడుతాఉ దేశంలో సాంకేతిక రంగంలో ఉద్యోగం వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు వ్యాపారులు టెక్నాలజీని వినియోగిస్తున్నారు. దీన్ని ఆసరగా చేసుకుని సైబర్ నేరగాళ్లు పలు రకాల ఆర్థిక లావాదేవీలపై కన్నేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వాటిని తగ్గించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 1930, 1098 డయల్ 100, 112 లకు సైబర్ నేరాల బాదితులు పిర్యాదు చేయండి. బాదితులు ఏలాంటి భయాందోళన లేకుండా నేరుగా పిర్యాదు చేస్తే సత్వరమే న్యాయం చేస్తామన్నారు. ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి తీవ్రమైన సమస్యగా మాదకద్రవ్యాల వినియోగం

## హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ సమాజానికి తీవ్రమైన సమస్యగా మాదకద్రవ్యాల వినియోగంతో కలుగుతుందని, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అధ్యక్షతన మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం సమాజానికి తీవ్రమైన సమస్యగా మారిందని, అందరూ దీనిపై అప్రమత్తంగా ఉండాలని, జీవితాన్ని చెడగొట్టే అలవాట్లకు బదులుగా లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో నియమితంగా నిర్వహిస్తున్నామని, సమాజం నుండి మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సమాజానికి, వ్యక్తులకు ప్రమాదకరమని, వాటి వినియోగం లేదా విక్రయం ఎక్కడైనా గమనించిన పక్షంలో సంబంధిత అధికారులకు తక్షణమే తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, మెప్మా అధికారి రజిత రాణి, జిల్లా పంచాయతీఅధికారి లక్ష్మీ రమాకాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర శాఖల అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




# అకాల వర్షాల వల్ల నీడ కోల్పోయిన బాధితులను ఆదుకోవాలి - కార్పొరేటర్ మరుపల్ల రవి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పాతకాలంలో నిర్మించిన గృహంలు నేటి వర్ష ప్రభావం వలన కూలిపోయిన ఇంటి యజమాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రభుత్వాన్ని కోరినారు డివిజన్లోని కరీ మాబాదు రామస్వామి గుడి ప్రాంతంలో నివాసముంటున్న ఏ బారే నాగమణి శంకర్ ల గృహం వర్షం వల్ల కూలిపోయినది డివిజన్లో చాలామంది నిరుపేదలు గతంలో నిర్మించుకొని ఆర్థిక స్తోమత లేక అందులోనే తమ జీవనం కొనసాగిస్తున్నారని అటువంటి వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం వెంటనే మంజూరు చేయాలన్నారు డివిజన్లో పాత ఇంటిలో నివసిస్తున్న వారు తమ కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడుకోవడానికి తమ ఇంటి నుండి వెళ్లిపోయి వేరే చోట జీవన గడపాలని కోరినారు కార్పొరేటర్ మరుపల్ల రవి వెంట నాయకులు రాముల బాబు సంతోష్ సతీష్ కృష్ణ లు ఉన్నారు.



# గంజాయి కేసులో ముద్దాయికి 10సం జైలు శిక్ష లక్ష జరిమానా

అనకాపల్లి (చీడికాడ) నీలగిరి వార్త ప్రతినిధి



గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు గొల్లవెల్లి శ్రీనివాసరావుకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ?1,00,000/- జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో 2 సంవత్సరాలు 6 నెలల అదనపు సాధారణ జైలు శిక్షను కూడా విధిస్తూ చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి శ్రీ హరి నారాయణ బుధవారం తీర్పు వెలువరించారు. అనకాపల్లి జిల్లా బైలపూడి గ్రామానికి చెందిన గొల్లవెల్లి శ్రీనివాసరావు,(43) 2015 జూలై 9న ఉదయం 6 గంటల సమయంలో, చీడికాడ ఎస్సై ఏ.కోటేశ్వరరావు సిబ్బందితో కలిసి చెట్టుపల్లి గ్రామం చెరుకు కాటా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఏ పి 31 బి సి 1568 నంబర్ మోటార్ సైకిల్ పై గంజాయి రవాణా చేస్తున్న నిందితుడు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని, మోటార్ సైకిల్ పై ఉన్న ప్లాస్టిక్ మూటలో 20 కిలోల గంజాయి పట్టుబడింది.నిందితుడు పాడేరు చుట్టుపక్కల ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి అర్జునగిరి నుండి చెట్టుపల్లి మీదుగా అనకాపల్లికి గంజాయి తీసుకెళ్తూ, గుర్తు తెలియని వ్యక్తులకు అధిక ధరకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్టు దర్యాప్తులో తేలింది. పోలీసులు మధ్యవర్తుల సమక్షంలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో ఎస్సై ఏ.కోటేశ్వరరావు దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూ.వెంకటరావు న్యాయస్థానంలో సమర్థంగా వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాల ఆధారంగా గౌరవ న్యాయస్థానం నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ?1,00,000/- జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో 2 సంవత్సరాలు 6 నెలల అదనపు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిందన్నారు.అనకాపల్లిజిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అప్పటి దర్యాప్తు అధికారి ఎస్సై ఏ.కోటేశ్వరరావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూ.వెంకటరావు, చీడికాడ పోలీసులకు, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందిఈ విజయానికి చేసిన కృషికి అభినందనలు తెలిపారు.

# గులాం మృతి తీరని లోటు

## - మంత్రి వివేక్ వెంకటస్వామి

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, క్రికెట్ క్రీడాకారుడు షబ్బీర్ ఉద్దీన్ సజ్జు కుటుంబ సభ్యులను మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. షబ్బీర్ ఉద్దీన్ సోదరుడు గులాం తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి కన్నుమూసారు. గులాం సింగరేణిలో శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తు మరోవైపు పట్టణంలో పేదల హక్కులు కోసం తన గళం వినిపిస్తూ సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతు నిరుపేదలకు అండగా నిలిచారు. గులాం మరణ వార్త తెలుసుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి చలించిపోయారు. నాలుగు రోజుల క్రితం గులాం ఆరోగ్య పరిస్థితి గురించి సింగరేణి అధికారులతో ఆసుపత్రి వైద్యులతో మంత్రి వివేక్ మాట్లాడటం జరిగింది. దీపక్ నగర్ లోని గులాం నివాసానికి మంత్రి బుధవారం ఉదయం చేరుకొని గులాం మృతదేహాన్నికి నివాళు లు అర్పించారు. పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గులాం మృతి వారి కుటుంబ సభ్యులకు మాత్రమే కాదు కాంగ్రెస్ పార్టీకి సమాజానికి తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు సజ్జుకు అండగా ఉంటానని అన్నారు. తారతమ్యాలు లేకుండా అందరితో కలిసి ఉండే గులాం అంతిమ యాత్రలో కులమతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





# ముదిగొండ ప్రజలు జాగ్రత్తలు వహించాలి - సీఐ వడ్డేపల్లి మురళి

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 13.



రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 13, 14, 15 తేదీలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముదిగొండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌హెచ్ఓ, సీఐ వడ్డేపల్లి మురళి హెచ్చరించారు. నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నాలు చేయరాదని, సెల్ఫీలు, రీల్స్ కోసం ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లవద్దని సూచించారు.వర్షంలో కరెంటు పోల్స్, ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలని, తడి చేతులతో స్విచ్ బోర్డులు, విద్యుత్ పరికరాలను ముట్టుకోరాదని, చిన్నారులను వీటికి దగ్గరగా అనుమతించరాదని ఆయన తెలిపారు. అత్యవసర పనులు తప్ప ఈ మూడు రోజులు బయటకు వెళ్లకూడదని, వాగులు, కాల్వలు దాటరాదని సీఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ముదిగొండలో మున్నేరు నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తాసిల్దార్

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 13.



తెలంగాణలో రాబోయే మూడు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముదిగొండ మండల తహసీల్దార్ సునీత ఎలిజిబెత్ ప్రజలను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా మున్నేరు నది పరిసర ప్రాంతాల్లో వరదలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లవద్దని ఆయన సూచించారు.

ప్రయాణ మార్గాలలో నీరు నిలిచిపోయే చోట్ల, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రజలు తిరగకూడదని తహసీల్దార్ హెచ్చరించారు. అలాగే, పడవ ప్రయాణాలు, ఈత వంటివి పూర్తిగా మానుకోవాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, ప్రజలు తమ భద్రతకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లనుంచి బయటకు రావద్దని కోరారు. తహసీల్దార్ సూచనలను తప్పకుండా పాటించి, అధికారులు ఇచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## వరద కాలువను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గం కథాలపూర్ మండలం దుంపేట గ్రామంలోని వరద కాలువను ప్రభుత్వ విప్ పరిశీలించారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు సౌరద్యంలో రైతాంగనికి పెద్ద పీటా వేస్తున్నామని తెలిపారు ప్రజా ప్రభుత్వంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందిచే సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తుందని తెలిపారు ఆనాడు వరద కాలవ తవ్వుతుంటే అప్పడు ఉన్న టీడీపీ ఇప్పుడు ఉన్న టీఆర్ఎస్ నాయకులు ఎందుకు వరద కాల్వ తవ్వుతున్రని అన్నారని కానీ ఇప్పుడు అది సాగు నీటికి జీవనదిగా మారిందని అన్నారు వరద కాలువలోకి సాగునీటిని విడుదల చేస్తామని మేము మొదట్లోంచి చెప్పామని ఎస్ఆర్ఎస్పీ లో నీరు లేక కొంత ఇబ్బందులు తలెత్తుతే వెంటనే పరిష్కరించబడి రైతులకు నీటిని విడుదల చేశామన్నారు కొంత మంది రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు కలికోట సూరమ్మ చేరవు మత్తడి నిర్మాణం పూర్తి అయ్యిందని ప్రస్తుతం కట్ట పనుల అవుతున్నాయని, త్వరలోనే కుడి ఎడమ కాలువలను సేకరించి కాలువ పనులను ప్రారంభిస్తామని తెలిపారు నిన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలసి కుడి ఎడమ కాలువ నిర్మాణం కోసం మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు





# పండగల ఇందిరమ్మ ఇళ్ల కడప పూజా

## ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## లబ్దిదారులకు చీర సారె అందజేసిన విప్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లో పలువురి లబ్దిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భాగంగా బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల కడప పూజా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం లబ్దిదారులకు తోబుట్టు వలె చీర సారె ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు గత కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న స్వంత ఇంటి కల నెరవేరిందని ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు.



# ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిదిలో మొట్ట మొదటి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

## అంగరంగా వైభవంగా గృహ ప్రవేశం

## ముఖ్యఅతిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం కొలనూరు గొల్లపల్లి గ్రామంలో కకకుంట్ల లక్ష్మణ్ రావు రమణ దంపతులు ఇటీవల నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం అంగరంగా వైభవంగా నిర్వహించారు ఇల్లు సాకారం అయ్యిందని దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు మా కలల ఇల్లు సాకారం అయ్యిందని దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి జీవితాంతం రుణపడి ఉంటామని లబ్దిదారులు తెలిపారు



# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు: జాజాల సురేందర్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి

హైదరాబాద్ లోని హైందవ నిమంత్రన్ కళ్యాణ మంటపంలో జరిగిన లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన మ్యాదం రవి కుమార్ గారి కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాజీ ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# దుర్గంధంలో మండల కేంద్రం వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఆందోళనలో గిరిజనం

డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

మండల కేంద్రమైన డుంబ్రిగూడ లో ప్రధాన సెంటర్లో దుర్గంధం వెదజల్లుతుంది. పలు రకాల వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ప్రధాన సెంటర్ పరిసరాలలో నివసిస్తున్న గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలం నుండి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో డ్రైనేజీ కాలువల్లో నీళ్లు చేరి నిల్వ ఉండిపోతుందని, దీని కారణంగా పలు రకాల ఈగలు ప్రబలుతున్నాయన్నారు. మండల హెడ్ క్వార్టర్ లోని ఇటువంటి అపరిశుభ్ర సమస్య ఉన్నప్పటికీ అధికారులు పట్టి పట్టనట్లు ఉండ దం గిరిజనులు ఆరోపిస్తున్నారు. మారుమూల పంచాయతీ గ్రామాల్లో అపరిశుభ్ర సమస్య ఏ విధంగా ఉంటుందో తేటతెల్లమవుతుందని గిరిజనులు వాపోతున్నారు. తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి డ్రైనేజీల్లో నీరు నిలువ ఉండే పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ వేయించి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# విశ్వహిందూ పరిషత్ స్థాపన దివాస్ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో 16-08-2025 శనివారం రోజు గోపాలస్వామి ఆలయం లో ఉదయం 7:00 యజ్ఞం, 10:00 గోపూజా, 11: 00 వక్త యొక్క సందేశం తరువాత గోపాల కలవ (ఉట్టి కొట్టడం) 1:00 గంటకి అన్నప్రసాద వితరణ కలదు కావున ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి పట్టణ మరియు పరిసర ప్రాంతాల వారు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలియజేయడం జరిగింది.

# భారీ వర్షాల నేపథ్యంలో బయటకు రావద్దు

## నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్13నీలగిరి వార్త

భారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అవసరమైతే తప్ప.. బయటకు రావద్దని హైదరాబాద్ నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. బుధవారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షాలు కురవనున్నాయంటూ వాతావరణ శాఖ తెలిపిందని.. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. బుధవారం హైదరాబాద్‌లో రంగనాథ్ మాట్లాడుతూ.. ఎంతటి విపత్తు ఎదురైనా.. వాటిని ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ అధికారుల సమన్వయం తో పని చేస్తున్నామని ఆయన వివరించారు. అలాగే లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు వస్తే.. ప్రజలను రక్షించేందుకు బోట్స్‌తో సహా అన్నింటిని సిద్ధం చేశామని చెప్పారు. అయితే రాత్రి సమయంలో వర్షపాతం అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉండడంతో.. రాత్రి నుంచి హైడ్రా బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నాలాల కబ్జాల కారణంగానే రహదారులపైకి భారీగా వరద నీరు వస్తుందని ఆయన తెలిపారు. ఇక ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో దాదాపు 400కి పైగా వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉన్నాయన్నారు. అలాగే మేజర్ వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ఇప్పటికే సిబ్బంది ఉన్నారన్నారు. ఒక వేళ భారీ వర్షాలు కురిస్తే.. సహాయక చర్యల్లో పాల్గొనాలని యువతకి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

# భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

## - 26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు

నాగార్జునసాగర్,ఆగస్ట్13నీలగిరి వార్త

నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగర్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# వేములవాడ పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరైన కేటీఆర్ చల్మెడ

నీలాగిరి వార్త

వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల మాజీ జడ్పీటీసీ ఏస వాణి తిరుపతిల కూతురు వివాహ వేడుకకు పద్మావతి ఫంక్షన్ హాల్ లో జరుగగా చందుర్తి మండల సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ కూతురు వివాహ వేడుక మహారాజ ఫంక్షన్ హాల్లో జరుగగా అలాగే బోయిన్ పల్లి మండలం రత్నంపేట గ్రామ మాజీ సర్పంచ్ రంగి రేణుక తిరుపతి కుమారుని వివాహ వేడుక రిషి గార్డెన్ లో జరుగగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వర్యులు సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు వారి వెంట జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ జిల్లా జడ్పీ చైర్పర్సన్ లు తుల ఉమ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సెస్ వైస్ చైర్మన్ తిరుపతి ప్యాక్స్ చైర్మన్లు డైరెక్టర్లు పట్టణ మాజీ కౌన్సిలర్లు సెస్ డైరెక్టర్లు సీనియర్ నాయకులు అర్బన్ రూరల్ చందుర్తి కోనరావుపేట మండల అధ్యక్షులు నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ బిఆర్ఎస్ నాయకులు

## నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన మైనార్టీ సీనియర్ నాయకులు అంజద్ పాషా సోదరుడు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు మాజీ కౌన్సిలర్లు సిరిగిరి చందు నరాల శేఖర్ జోగిని శంకర్ నాయకులు దేవయ్య విజయ్ సందీప్ సాయి ప్రమోద్ తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన బిఆరెస్ కార్యకర్త వాంకె నర్సయ్య తల్లి వాంకె లింగవ్వ ఇటీవల అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందగా వేములవాడ నియోజకవర్గ బిఆరెస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నర్సింహా రావు పరామర్శించి ప్రగాఢ సాను భూతి సంతాపాన్ని తెలియ జేశారు అలాగే అదే గ్రామానికి చెందిన కుసుంబ ఐలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి ప్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య గ్రామ శాఖ అధ్యక్షులు జవ్వాజి మల్లయ్య మొకిడే శ్రీనివాస్ నేతలు రవీందర్ దేవరవు నర్సయ్య తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలందరు అప్రమత్తం ఉండాలి

## : హయత్ నగర్ ఇన్స్పెక్టర్ పల్స నాగరాజు గౌడ్

హయత్ నగర్ నీలగిరి వార్త ఆగస్టు 13 ):



రానున్న 72 గంటల్లో భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హయత్ నగర్ సీఐ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి పోవాలని అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాలు, ఇండ్లల్లో నివసించే వారు సైతం సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సీఐ కోరారు. గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ,అవసరమైతే తప్ప ఇంట్లో నుంచి బయటకు రావద్దని, ఒక వేళ వచ్చిన తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్ళకూడదని, చెట్ల క్రింద నిలబడకూడదని,వర్షంలో వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ ప్రజలను అప్రమత్తం చేశారు. ఏదైనా అత్యవసర సహాయం కొరకు డైల్ 100 %c%8712662301 కు చేయగలరని తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉచితంగా బ్యుటిషియన్ కోర్సు, కంప్యూటర్ కోర్సు నందు శిక్షణ

- మైత్రి సాధన ఫౌండేషన్ మరియు 45 వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మైత్రి సాధన ఫౌండేషన్ మరియు మాజీ కౌన్సిలర్ గండూరి పావని గండూరి క్రపాకర్ ఆద్వర్యంలో సూర్యాపేట పట్టణం నందు నిరుద్యోగ యువతకు తేదీ: 15-08-2025 శుక్రవారం నుండి విద్యానగర్ డాక్టర్ రామ్మూర్తి హాస్పిటల్ ప్రక్కన ఉచిత బ్యూటిషన్ శిక్షణ ఉపాధి మరియు కంప్యూటర్ కోర్సులు 90 రోజుల పాటు ఉచిత బోజనం,వసతి సదుపాయంతో అందిస్తున్నారని, కావున ఇట్టి సువర్ణ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోగలరని 45 వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కోర్సు లో చేరుటకు ఆసక్తి కలిగిన వారు ఫోన్ నెంబర్: 7995531266 లో సంప్రదించగలరని తెలిపారు.



## అకాల వర్షాల కారణంగా ఎవరు కూడా వాగులు వంకలు దగ్గరికి వెళ్ళకూడదు

భారీ వర్షాల కారణంగా మూసి నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ/ నీలగిరి వార్త/ ఆగస్టు 13**



వేములపల్లి మండలంలోని మూసి నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎవరు కూడా నది ప్రవాహం దగ్గరికి వెళ్ళకూడదు, మండల ప్రజలు భారీ వర్షాల కారణంగా అవసరమైతే తప్ప బయటికి వెళ్ళకూడదు. మూసీ నది వాగు చాలా ఉధృతంగా ప్రవహిస్తుంది కాబట్టి మూసి నది చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు గాని, వాగులు వంకలు దగ్గరికి కూడా వెళ్లకూడదని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల బీమాగడువును పొడిగించాలి




**మర్రిగూడ నీలగిరి వార్త ఆగస్టు 13:**

రైతు బీమా గడువు దరఖాస్తు ఈనెల 13 తేదీన ముగుస్తుండటంతో చాలామంది రైతులు నేటికీ పట్టాదారు పాస్ బుక్కులు రాక వివిధ సాంకేతిక కారణాలతో ఇబ్బంది పడుతున్నారు. రైతుల బీమా దరఖాస్తు గడువునుపెంచాలన్నీ శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ బాలం నర్సింహ ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## భారీవర్షానికి కూలిన ఇంటి గోడ ఉండడానికి ఇల్లు లేక బోరున విలపిస్తున్న కుటుంబ

తల్లి,కొడుకు ఇద్దరు వికలాంగులు

ఇకనైనా ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 13**




మునగాల:మండలకేంద్రంలో గత 30 సంవత్సరాలుగా గుడిసెలో నివసిస్తున్న వెగ్గలం రాంబాయమ్మ కొడుకు ఇద్దరు మునగాల మండల కేంద్రంలో పూరి గుడిసెలో నివసిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇద్దరు మానసిక వికలాంగులు కావడంతో వాళ్ళిద్దరికీ వచ్చే పింఛన్ డబ్బులతో జీవనం కొనసాగిస్తున్నారు. గత 30 సంవత్సరాల ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా వీరిని పట్టించుకునే నాధుడే కరువైపోయారు.ఉన్న ఇల్లు కూడా కూలిపోవడంతో ఎక్కడ నివసించాలో తెలియని స్థితిలో కొడుకు తల్లి ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇప్పుడు ఏర్పాటు చేయాలని రామ్బాయమ్మ కోరుతుంది .

## మట్టెవాడ పోలీసుల ఆధ్వర్యంలో ITI విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కేంద్ర ప్రభుత్వ నిషా ముక్త్ భారత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా మట్టేవాడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. కరుణాకర్ రావు విద్యార్థులకు అవగాహన సదస్సు.సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు వివరించిన ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ రావు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటిని అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని విద్యార్థులకు పిలుపునిచ్చిన ఇన్‌స్పెక్టర్.మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేసిన ప్రభుత్వ %ఌ×% కాలేజీ విద్యార్థులు.కార్యక్రమంలో పాల్గొన్న సబ్ ఇన్‌స్పెక్టర్ లచయ్య,ఐ టీ ఐ కాలేజీ ప్రిన్సిపాల్,ఇతర సిబ్బంది.



## శ్రీ స్వర్ణ రథం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నెలకొల్పనున్న స్వర్ణ రథం ఈనెల 17 18 తేదీలలో స్వర్ణ రథము అద్భుత శిల్ప కళ నైపుణ్యముతో తెలంగాణ రాష్ట్రంలోనే ప్ర ప్రథముగా వాసవి మాతకు బంగారు పూతతో చేయబడిన స్వర్ణ రథంలో అమ్మవారిని దేవాలయ మాడవీధులలో ఊరేగించుటకు సర్వం సిద్ధమైంది 18 సోమవారం అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలోనుండి సాయంత్రం 4 గంటలకు రథోత్సవం అఖండ ప్రజానీకం మధ్య స్వర్ణ రథయాత్ర మొదలవుతుందని స్వర్ణ రథ నిర్మాణ కమిటీ పేర్కొంది.

## సిపిఎం నాయకురాలు మేరిగ లక్ష్మీ మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటు

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 13**

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సిపిఎం నాయకురాలు మాజీ వార్డ్ మెంబర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు మేరిగ లక్ష్మి మృతి బాధాకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు బుధవారం ఆమె భౌతిక గాయంపై ఎర్రజెండా కప్పి జోహార్ లర్పించారు ఇచ్చారు సందర్భంగా రాములు మాట్లాడుతూ ఆమె గత 20 సంవత్సరాలుగా ముఠామేస్త్రిగా వ్యవసాయ కార్మికులు కూలీలని ఏకం చేసి అనేక రకాల ఉద్యమాల్లో పాల్గొని కూలి రేట్లు పెంచే విషయంలో కూడా ఆమె చాలా గొప్ప పాత్ర పోషించిందని చెప్పి ఆయన కొనియాడారు. వ్యవసాయ కూలీ సంఘం నాయకురాలుగా పార్టీకి అనేక సేవలందించారని అన్నారు.. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు మిట్ట గడుపుల ముత్యాలు గ్రామ సిపిఎం కార్యదర్శి నందిగామ సైదులు మాజీ సర్పంచ్ రావుల పెంట వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య , మాజీ ఉపసర్పంచ్ రావుల పెంట బ్రహ్మం పాలపాటి జయరాజు మామిడి గురుమూర్తి ఇంటూరు హుస్సేన్ సింగిల్ విండో డైరెక్టర్ అంజనపల్లి పిచ్చమ్మ, పేరబోయిన నాగలింగం ములకలపల్లి సైదులు షేక్ అత్తర్ పాషా గడ్డం తిరపయ్య నందిగామ రాములు వట్టేపు చిన్న సైదులు నందిగామ చిన్న రాములు తదితరులు నివాళులర్పించారు..



## "నష ముక్తభారత్ మాదకద్రవ్యరహితసమాజం కొరకు""పాఠశాలవిద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన మండలఅధికారులు"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 13**




మునగాల: మండల పరిధిలోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు మోడల్ పబ్లిక్ స్కూల్లో నషా ముక్తభారత్ , మాదక ద్రవ్య రహిత సమాజం కొరకు పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించనైనది ఏదేశానికైనా యువశక్తితో మరియు దేశఅభివృద్ధిలో యువత శక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది కాబట్టి మానక ద్రవ్య నిర్మూలన లపై దేశవ్యాప్తంగా గరిష్ట సంఖ్యలో యువత ప్రచారము మరియు ఆచరణచాలాముఖ్యం ,దేశం యొక్క ఈసవాలను స్వీకరిస్తూ ఈరోజు మనం అందరం నషా ముక్తభారత్ కింద ఐక్యత ప్రతిజ్ఞ చేయనైనది సమాజం , కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా మాదక ద్రవ్య రహితం అవుతామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయనైనది ఎందుకంటే మార్పు మనతోనే ప్రారంభం కావాలి కాబట్టి మనం అందరం కలిసి మన సూర్యాపేట జిల్లాను మరియు మునగాల మండలం అన్ని గ్రామాలను మాదకద్రవహితంగా మార్చేందుకు గట్టి నిర్ణయం తీసుకున్నాం , %నాదేశాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చడానికి చెయ్యగలిగినదంతా చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది ప్రతి కార్యక్రమంలో నూతనంగాబాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ మునగాల వి చంద్రశేఖర్ ,మండలపరిషత్ అభివృద్ధిఅధికారి కుంటల రమేష్ దీన్ దయాల్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, ఫిజికల్ డైరెక్టర్ ఆజం బాబా, పంచాయత్ కార్యదర్శి టి చంద్రశేఖర్, మరియు అధ్యాపక బృందం అంగన్వాడి టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాలలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం కోసం పనులు ప్రారంభించి సర్విత గతిన పూర్తి చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. పట్టణంలో బుధవారం మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి 11, 12 ,మూడో వార్డులలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేసి మాట్లాడుతూ వర్షం అధికంగా కురుస్తున్నందున విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు నాళాలు లోతట్టు ప్రాంతాలలో నీరు చేరే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా సమన్వయం చేసుకోవాలని ఆర్డీవో రమణారెడ్డికి సూచించారు. ప్రజలు అడుగడుగున ఎమ్మెల్యేకు స్వాగతం పలకగా పలు సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ ఏఈ రాజు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి యూనుస్ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు విద్యుత్ అధికారులు మునిసిపల్ వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



## మండలప్రజలువాగులు దాటే ప్రయత్నంచేయవద్దు

అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు ఎవరు రావద్దు

ఎస్సై బి ప్రవీణ్ కుమార్



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 13**

మునగాల:తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో మునగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక పత్రిక ప్రకటనలో మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్నప్పటికీ,రాబోయే మూడు రోజులు వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.దీంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వరద నీరు ఇంట్లోకి చొరబడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ హెచ్చరికలను నిరంతరం పరిశీలిస్తూ, స్థానిక అధికారుల సూచనలను పాటించాలని కోరారు.ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే 100 నెంబర్ కు కాల్ చేయాలని ఎస్సై తెలిపారు. పాడుబడిన లేదా కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలో ఉండేవారు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు.ఇంటికి లేదా పనికి వెళ్లే తొందరలో వరద ప్రవాహాలను దాటే ప్రయత్నం చేసి విలువైన ప్రాణాలను కోల్పోవద్దని చెప్పారు. గ్రామాల్లో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి ప్రవీణ్ కుమార్ మండల ప్రజలకు సూచించారు.

## ఆసరా పింఛన్లు కొత్తవి ఇవ్వాలి పాతవి పెంచాలి

దళిత రత్న అవార్డు గ్రహీత రేణుకుంట్ల సాంబయ్య

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 13**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో దళితరత్న అవార్డు గ్రహీత రేణుకుంట్ల సాంబయ్య ఆధ్వర్యంలో వితంతువులు వికలాంగులు వృద్ధులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాంబయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్నప్పుడు ఆసరా పింఛన్లు ఇవ్వలేదు ఆసరా పింఛన్ల లబ్ధిదారులను నిర్లక్ష్యం చేసినారు ఇప్పటి అధికార ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో కొత్తవి మరియు పాతవి పెంచుతామని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారం వచ్చిన తర్వాత మొండి చేయి చూపిందని అన్నారు ఇప్పటికైనా నిరుపేద ఆసరా పింఛన్దారులకు పింఛన్లు కొత్తవి మంజూరు చేయాలి పాతవారికి డబుల్ చేయాలి ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోవాలని అన్నారు లేకుంటే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆసరా పింఛన్ లబ్ధిదారులు ఈ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వరని తక్షణమే ఇచ్చిన మాటను అమలు పరచాలని అన్నారు ఈ కార్యక్రమంలో కింసారపు సూరయ్య గడ్డం రేణుక తూముల బద్రి జన్ను ఎల్లమ్మ మారుపాక సంపత్ కింసారపు కనకమ్మ గొల్లె లింగయ్య లచ్చుమ్మ ఓదెమ్మ లింగయ్య తదితరులు పాల్గొన్నారు



## బిర్లా లారీ బోల్తా ఏరులై పారిన మద్యం

**భీమదేవరపల్లి నీలగిరి వార్త ఆగస్టు 13 న్యూస్:**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం సిద్దిపేట్ హనుమకొండ ప్రధాన రహదారి కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల ముల్కనూర్ సమీపంలో బుధవారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో కల్వర్టును ఢీకొన్న సంఘటనలో లిక్కర్ లారీ బొల్తా పడిన ఘటనలో డ్రైవర్ బాబు దాస్, క్లీనర్ నరేష్ ప్రమాదం ఘటన నుండి సురక్షితంగా బయటపడ్డారు ఈ యొక్క లిక్కర్ వాహనం సంగారెడ్డి నుండి హనుమకొండ డిపో1. సుమారు 1650 బీర్ల పెట్టెలను రవాణా చేస్తున్న క్రమంలో లారీ డ్రైవర్ నిద్ర మత్తులో వాహనం నడపడం వలన ఈ ప్రమాదం చోటు చేసుకుందని వాహనదారులు ఎక్సైంజ్ పోలీసులు భావిస్తున్నారు ఈ యొక్క వాహనం బొల్తా పడిన ఘటనలో లిక్కర్ బాటిల్ నష్టం సుమారు 25 లక్షల ఉంటుందని ఎక్సైంజ్ శాఖ అంచనా వేశారు అంతేకాకుండా లిక్కర్ బాటిల్ అపహరణకు గురికాకుండా ఎక్సైంజ్ సిఐ చంద్రమోహన్ ఎస్సై తిరుపతి సిబ్బంది ఖలీల్ లాల్ రవీందర్ ముల్కనూర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు



## తేలుకాటుకు ప్రాణం విడిచిన " ఊనది చిన్న నాగమ్మ "



**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : నీలగిరి వార్త**

ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండల పరిధిలో గల గోళ్ళవిడిపి గ్రామంలో మంగళవారం నాడు సాయంత్రం పొలం పనులు చేస్తుండగా " ఊనది చిన్న నాగమ్మ " (60) అనే వృద్ధురాలు" ఎర్ర తేలు " కాటుకు గురవడంతో వెంటనే విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిగా పట్టణంలో గల ఉదయ్ రవీంద్ర నర్సింగ్ హోం కు తరలించేసరికే ఆమె మరణించినట్లుగా వైద్యులు దృవీకరించారు.ఊనది చిన్న నాగమ్మ అకాల మరణంతో గోళ్ళవిడిపి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# నేడు థియేటర్లలోకి కూలీ రాక

## - తలైవా వల్లనే దీనికి క్రేజ్ వచ్చిందన్న లోకేశ్

ఎప్పుడూ తన సినిమా సంగతులను పంచుకునే లోకేశ్ కనగరాజ్ వాటి విడుదలకు ముందు కచ్చితంగా పోస్ట్ పెడుతుంటారు. దీంతో 'కూలీ' విడుదలకు ముందు ఆయన పెట్టే పోస్ట్‌పై కొన్ని రోజులుగా అందరిలో ఆసక్తి నెలకొంది. ఆయన దర్శకత్వంలో రజనీకాంత్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కూలీ'. నాగార్జున, ఆమిర్‌ఖాన్, సత్యరాజ్, శ్రుతిహాసన్, సౌబిన్ షాహిర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 14న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆయన ఈ సినిమాను ఉద్దేశిస్తూ రజనీకాంత్‌కు థాంక్స్ చెబుతూ పోస్ట్ పెట్టారు. ఆయన వల్లే ఈ సినిమాపై ప్రేక్షకులు ఇంత ప్రేమ చూపుతున్నారని పేర్కొన్నారు. చిత్రీకరణకు సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. నా సినీ ప్రయాణంలో 'కూలీ'కి ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమా ఇంత బాగా రావడానికి, దీనిపై ఇంత మంది ప్రేమ చూపించడానికి కారణం తలైవానే. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ఆయనకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటా. 'కూలీ' చిత్రీకరణలో ఎన్నో మధురక్షణాలు ఉన్నాయి. వాటిని ఎప్పటికీ నా మనసులో దాచుకుంటాను' అని తెలిపారు. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి మరో రెండు రోజుల్లో 50ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మందిలో స్ఫూర్తినింపుతున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. అపూర్వ రాగంగల్'తో రజనీకాంత్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. 1975 ఆగస్టు 15న ఈ సినిమా విడుదలైంది. మరో రెండు రోజుల్లో దీనికి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తలైవాకు కంగ్రాట్స్ చెబుతూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు.

నటుడిగా నేను మొదటి సినిమా మీతోనే చేశా. నా గురువులలో మీరూ ఒకరు. ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతున్నందుకు ధన్యవాదాలు. మీరు మరిన్ని సినిమాలతో అలరించాలని కోరుకుంటున్నాను అని హృతిక్ రోషన్ అన్నారు. ఒక మనిషి.. ఒక కిరీటం.. 50 సంవత్సరాలు. ఈ గోల్డెన్ జూబ్లీని 'కూలీ'తో సెలబ్రేట్ చేసుకుందాం సంగీత దర్శకుడు అనిరుధ్ అన్నారు.



# నానితో శేఖర్ కమ్ముల మూవీ

## టాలీవుడ్‌లో తాజా చర్చ

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రం కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లే రాబట్టింది. ఇటీ-వల కుబేర అనే చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ కూడా మంచి విజయం సాధించింది. ఇక ఇప్పుడు నానితో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నేచురల్ స్టార్ నాని తన కెరీర్‌ను వైవిధ్యంగా మలుస్తున్నాడు. ప్రేమకథలతో, కుటుంబ డ్రామాలతో ప్రేక్షకుల మనసు దోచిన నాని, ఇటీవల 'హిట్ 3'లాంటి డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌తో వైవిధ్యాన్ని చూపించాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే 'కుబేర' మూవీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శేఖర్ కమ్ముల, నానితో కలిసి ఎలాంటి కథను సినిమాగా తీయబోతున్నారా అనే ఆసక్తి పెరుగుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది తొలి సినిమా కావడం, ఇద్దరికీ భిన్నమైన ఫాలోయింగ్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో హీరోయిన్‌గా సాయిపల్లవి పేరు వినిపిస్తుంది. ఇది నిజమైతే, ఇది నాని - సాయిపల్లవి జోడీకి మూడో సినిమా అవుతుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'ఎంసీఏ' (2017), 'శ్యామ్ సింగరాయ్' (2021) మంచి విజయం సాధించాయి. ప్రేక్షకుల నుంచి హిట్ పెయిర్‌గా గుర్తింపు కూడా పొందారు. శేఖర్ కమ్ములకు సాయిపల్లవి ఫేవరెట్ హీరోయిన్. ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఫిదా' ఆమెకు స్టార్‌డమ్ తీసుకొచ్చింది. ఆ తర్వాత 'లవ్‌స్టోరీ' కూడా మంచి స్పందన తెచ్చుకుంది. తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన డైలాగులు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టు-కుంటు-న్నాయి. ఇప్పుడు అదే దర్శకుడు, అదే హీరోయిన్, కొత్తగా నానితో జత కట్టడం విశేషం. సాయిపల్లవి ఇటీవలే నాగచైతన్యతో నటించిన 'తండేల్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో రూపొందుతున్న భారీ మైథాలజికల్ మూవీ 'రామాయణ' లో సీత పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా నటించగా, 2026 లేదా 2027 దీపావళికి రిలీజ్ చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే నాని - శేఖర్ కమ్ముల ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# కూలీని ముందే చూసే అదృష్టం కలిగింది

## అన్ని విభాగాల్లో కూలీ నంబర్ వన్ అని ఉదయనిధి కితాబు

రజనీకాంత్ 'కూలీ' కోసం తలైవా అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎదురు చూస్తున్నారు. గురువారం నుంచి ఈ చిత్రం థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా దీనిపై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి, నటుడు ఉదయనిధి స్టాలిన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ సినిమాను ముందుగా చూసే అవకాశం కల్పించినందుకు చిత్రబృందానికి థాంక్స్ చెప్పారు. ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజనీకాంత్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విడుదల కానున్న 'కూలీ' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. దీన్ని ముందుగా చూసే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. ఈ పవర్‌ఫుల్ మాస్ ఎంటర్-టైనర్‌లో ప్రతి సన్నివేశాన్ని ఎంజాయ్ చేశా. విడుదలైన ప్రతి ప్రాంతంలోనూ ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల మనసు దోచుకుంటుంది అంటూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. దీనిపై స్పందించిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. 'సినిమా మీకు నచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ ప్రధానపాత్రలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ప్రకటించిన నాటి నుంచి ఆసక్తి నెలకొంది. దీంతో ప్రీసేల్ బుకింగ్స్‌లోనే రికార్డు సృష్టిస్తోంది. ఈ సినిమాకు ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 12 లక్షల టికెట్స్ విక్రయించినట్లు- ఆంగ్ల మీడియా పేర్కొంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేసిన గంటలోనే లక్ష టికెట్స్ కొనుగోలు చేసినట్లు- నిర్మాణసంస్థ కూడా తెలిపింది. ఓవర్సీస్‌లోనూ అత్యధిక ప్రీసేల్ బుకింగ్స్ జరిగిన తొలి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పిందని పేర్కొంది. దీంతో మొదటి రోజు ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.





# జల్సా మరోమారు సెప్టెంబర్ 2న విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4కె వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 2న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.